VISALAANDHRA, VIJAYAWADA Phone 376

* * * Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 53] విజయవాడ 17—5—1966 మంగళవారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

దేశంలో భారీఎత్తున కల్తీ పరిశ్రమ

ఆహారధాన్యంలోనేగాక జీవితావసరవస్తువుల్లో సైతం సాగుతున్నదని లోక్‌సభలో ఆహారమంత్రి ఒప్పుకోలు

న్యూఢిల్లీ, మే 16

ఆహారధాన్యాలలోనేగాక నిత్యజీవితావసరవస్తువుల్లో సైతం దేశంలో భారీఎత్తున కల్తీ కొనసాగుతున్నదని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో అంగీకరించారు.

దక్షిణవియత్నాం కీలుబొమ్మప్రభుత్వంపై పలుచోట్ల తిరుగుబాట్లు

'కి' సైనిక ముఠాను కూలద్రోయడానికి మధ్య వియత్నాం సైనిక కమాండర్ల పిలుపు

దానాంగ్ నగరంలో అమెరికా సేనలకు తిరుగుబాటుదార్లకు మధ్య పోరాటం

సైగాన్, మే 61

దక్షిణ వియత్నాంలోని మధ్య రాష్ట్రంలో పరిస్థితి నేడు విషమించింది. సైగాన్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేయవలసిందిగా ప్రథమ, ద్వితీయ కాల్బల దళాల కమాండర్లు తమ సేనలకు పిలుపు నిచ్చారు.

దానాంగ్ నగరంలో ఒక పగోడాను పట్టుకొనడానికి వచ్చిన నాలుగు అమెరికా టాంకులను నేడు బౌద్ధులు అడ్డంగా నిలబడి నిరోధించారు.

బౌద్ధ సన్యాసులూ, స్కౌట్ దుస్తులు ధరించిన యువకులు ఈ పగోడా ముందు ఒకే గోడలా అడ్డుగా నిలచి అమెరికా టాంకరను అడ్డగించారు.

బౌద్ధులు 90 నిమిషాలపాటు అమెరికా నావికా సైనికుల మరకుపాకులను ఎదుర్కొని నిలిచారు. బౌద్ధులు బందీ చేసిన 14 మంది అమెరికా నావికా సైనికుల విడుదల గురించి అనంతరం ఉభయ పక్షాలమధ్య సంప్రదింపులు జరిగాయి.

దానాంగ్ నగరాన్ని వశపరచుకోవడానికి నిన్న అమెరికన్ నావికాసైన్యం పోరాటానికి దిగిన సందర్భంలో బౌద్ధుల నాయకత్వాన ఉన్న తిరుగుబాటు దళాలు 14 మంది అమెరికా నావికా సైనికులను బందీచేసినట్లు ప్రభుత్వ బలగాలు చెప్పాయి.

తమ సాటి దేశీయులపై పోరాటానికి వచ్చామని ఆ నావికా సైనికులు తెలుసుకొనడంతో వారు తమవైపునకు మారిపోయారని బౌద్ధులు చెపుతున్నారు.

అనంతరం తమ అధీనంలో ఉన్న 14 మంది అమెరికా నానికా సైనికులను బౌద్ధులు అప్పగించి వేశారు. పిమ్మట అమెరికా నావికా సైనికులు ఉపసంహరించు కున్నారు.

నిన్న జరిగిన పోరాటంలో మరణించిన పది మందికి నేడు దానాంగ్ నగరంలో అంత్యక్రియలు జరిపారు. ఈ సందర్భంలో భారీ ఎత్తున ఊరేగింపు జరిగింది.

అటుపిమ్మట అరగంటకు రెండు అమెరికా యుద్ధ విమానాలు సైగాన్ ప్రభుత్వ వ్యతిరేక సైనిక బలగాల అధీనంలోవున్న రెండు పగోడాలపై చాలా క్రిందుగా ఎగిరాయి. చెట్లఎత్తుకు సమీపంలో ఈవిమానాలు ఎగిరాయి. వీటిలో ఒక విమానం నిన్న పోరాటంలో మృతిచెందిన వారికి అంత్యక్రియలు జరుపుతున్న ప్రదేశంపై ఎగిరింది. వీటిపై తిరుగుబాటు సైనిక దళాలు కాల్పులు జరపడంతో 5 నిమిషాల అనంతరం అవి దూరంగా ఎగిరిపోయాయి. దానాంగ్ నగరంలో పరిస్థితి నేడు ఉద్రిక్తంగా వుంది.

అమెరికా ఆదుర్దా

దానాంగ్‌లో పోరాటంపట్ల అమెరికా ఆదుర్దా చెందుతున్నట్లు, దక్షిణవియత్నాం నాయకుల మధ్య రాజీకి ప్రయత్నం చేయవలసిందిగా సైగాన్‌లోని తమ అధికారులను ఆదేశించినట్లు వాషింగ్‌టన్ వార్తలు తెలుపుతున్నాయి.

దానాంగ్‌లో "అంతర్యుద్ధం" లాంటి పోరాటం ప్రారంభం కానానే అధ్యక్షుడు జాన్సన్ అమెరికా విదేశాంగమంత్రితోనూ, రక్షణమంత్రితోనూ అధ్యక్షభవనంలో మంతనాలు సాగించినట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశానంతరం జాన్సన్ వాషింగ్‌టన్‌నుండి హెలికాప్టరుపై కాంప్ డేవిడ్‌కు హుటాహుటిని వెళ్ళారు.

సంప్రదింపులకోసం ఇక్కడికి వచ్చిన సైగాన్‌లోని అమెరికా రాయబారి హెన్రీ కాబట్‌లాడ్జి, అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్, రక్షణమంత్రి మాక్నమారా తదితర విదేశాంగశాఖ ఉద్యోగులు దానాంగ్‌లోని తాజా పరిస్థితినిగురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వున్నారని అమెరికా పరిశీలకులతో చెప్పారు.

అనంతరం తమ అధీనంలో ఉన్న 14 మంది అమెరికా నానికా సైనికులను బౌద్ధులు అప్పగించి వేశారు. పిమ్మట అమెరికా నావికా సైనికులు ఉపసంహరించు కున్నారు.

నిన్న జరిగిన పోరాటంలో మరణించిన పది మందికి నేడు దానాంగ్ నగరంలో అంత్యక్రియలు జరిపారు. ఈ సందర్భంలో భారీ ఎత్తున ఊరేగింపు జరిగింది.

అటుపిమ్మట అరగంటకు రెండు అమెరికా యుద్ధ విమానాలు సైగాన్ ప్రభుత్వ వ్యతిరేక సైనిక బలగాల అధీనంలోవున్న రెండు పగోడాలపై చాలా క్రిందుగా ఎగిరాయి. చెట్లఎత్తుకు సమీపంలో ఈవిమానాలు ఎగిరాయి. వీటిలో ఒక విమానం నిన్న పోరాటంలో మృతిచెందిన వారికి అంత్యక్రియలు జరుపుతున్న ప్రదేశంపై ఎగిరింది. వీటిపై తిరుగుబాటు సైనిక దళాలు కాల్పులు జరపడంతో 5 నిమిషాల అనంతరం అవి దూరంగా ఎగిరిపోయాయి. దానాంగ్ నగరంలో పరిస్థితి నేడు ఉద్రిక్తంగా వుంది.

అమెరికా ఆదుర్దా

దానాంగ్‌లో పోరాటంపట్ల అమెరికా

దానాంగ్‌లో సంకుల సమరం

దేశ వ్యాపితంగా అంతర్యుద్ధం తప్పదని బౌద్ధ నాయకుల హెచ్చరిక

దానాంగ్, మే 14

దానాంగ్ నగరంపైకి హఠాత్తుగా దండెత్తి వచ్చిన అమెరికా నావికా సైనికులకూ, స్థానిక తిరుగుబాటు సైనికుల మధ్య నిన్న సంకుల సమరం కొనసాగింది. ఈ పోరాటంలో ఐదుగురు అమెరికా నావికా సైనికులు హతమయ్యారు.

సైగాన్ ప్రభుత్వం ఛిడిగట్టిన ఈదర్యదక్షిణవియత్నాం దేశవ్యాపితంగా అంతర్యుద్ధానికి దారితీయగలదని. బౌద్ధనాయకులు 'కి' ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అమెరికా, సైగాన్ ప్రభుత్వాలు సైనిక బలగాలను ఉపయోగించ కుండా నిరోధించే నిమిత్తం స్థానిక తిరుగుబాటు సైనికులు, టాంకులతో దానాంగ్ విమానాశ్రయాన్ని స్వాధీనం చేసుకున్నారు.

సైగాన్ ప్రభుత్వ వ్యతిరేక పోరాట కమిటీ అధీనంలోఉన్న ఈ నగరాన్ని స్వాధీనం చేసుకునే నిమిత్తం సైగాన్ ప్రభుత్వం రాత్రిపూట రహస్యంగా అమెరికా నావికా సైనికులను, పారాట్రూప్ సైనికులను, టాంకర్లను ఈ నగరంలో దింపింది.

నిన్నరాత్రికి సైగాన్‌ప్రభుత్వ సైనికులు, అమెరికా సైనికులు ఉత్తర సైనికకుండలం ప్రధాన కార్యాలయాన్ని, సైనిక ప్రధాన కార్యాలయాన్ని టౌన్‌హాల్, రేడియో కేంద్రం తదితర కీలక భవనాలను వశపరచుకొన్నట్లు రాయిటర్ విలేకరి కథనం.

దానాంగ్ నగరంలోని రెండు ప్రధానమైన 'పగోడా'లను క్రీడాస్థలాన్ని పట్టణపరిసర ప్రాంతాలలోని జిల్లాలు స్థానిక తిరుగుబాటు సైనిక బలగాల వశంలో ఉన్నాయి.

దానాంగ్ ప్రధాన మార్కెట్ ప్రాంతంలో అమెరికా పారాట్రూప్ సైనికులు టాంకు బలగాల సహాయంతో పోరాటం జరిపి ఆ ప్రాంతాన్ని వశపరచుకొన్నారు.

ఈ పోరాటంలో నష్టానికి సంబంధించిన పూర్తివివరాలు యింకా అందలేదు. రేడియో స్టేషన్ పరిసరాల్లో జరిగిన పోరాటంలో ఐదుగురు అమెరికా నావికా సైనికులు, ఐదుగురు స్థానిక తిరుగుబాటు సైనికులు మరణించినట్లు చెప్పబడుతున్నది. పీరుగాక అనేకమంది పౌరులు కూడా ఈ పోరాటంలో మరణించినట్లు తెలుస్తున్నది.

కమ్యూనిస్టు ప్రభావాన్ని దెబ్బతీసి దేశంలో స్వేచ్ఛగా ఎన్నికలు జరిపేందుకు వీలుగానే తాము దానాంగ్‌పై ఈ దాడికి పూనుకున్నట్లు దక్షిణ వియత్నాం అధ్యక్షులు జనరల్ ఎన్ గుయెన్‌వాన్‌థీ రేడియోలో ప్రకటించారు.

దానాంగ్ పట్టణంలోని సైన్యాలు ప్రజలు ప్రభుత్వ వ్యతిరేక పోరాట కమిటీకి వ్యతిరేకంగా నిలచిన పిమ్మటనే తాము సైన్యాన్ని పంపినట్లు సమర్థించుకున్నారు.

దక్షిణవియత్నాంలో వార పరిపాలనను డిమాండ్ చేస్తూ దేశవ్యాపిత ఉద్యమం ప్రారంభమైనప్పిమ్మట గత రెండు నెలలుగా దానాంగ్‌లో స్థానిక ప్రభుత్వ అధికారులూ, సైనికాధికారులు సైగాన్ ప్రభుత్వాన్ని ధిక్కరించి ఈ నగరాన్ని తమ అధీనంలో ఉంచుకొని, అమెరికా సైనికులూ, సైగాన్ ప్రభుత్వ సైనికులూ వ్యతిరేకంగా పోరాటం సాగిస్తున్న విషయం పాఠకులకు విదితమే.

దానాంగ్ రేడియో కేంద్రాన్ని అమెరికా నావికా సైనిక పటాలం ఆక్రమించుకొన్న తరువాత స్థానిక తిరుగుబాటు సైనికులు తరిగి దానిని వశపరచుకొన్నారు. అమెరికా సైనికులు మరల ఆ కేంద్రాన్ని స్వాధీనం చేసుకొనడానికి పోరాటం జరిపారు.

తదనంతరం కొద్ది నిమిషాలలోనే దానాం

(మిగతా 5 వ పేజీలో)

అణ్వస్త్ర రహిత రాజ్యాలకు ఉమ్మడి హామీ

అవసరమని లోక్‌సభలో సర్దార్ స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 16

అణ్వస్త్రాలు లేని దేశాలకు అంతర్జాతీయ రంగంలో అణ్వస్త్రాలు గల రాజ్యాలనుండి ఉమ్మడిగా లభించేహామీలద్వారానే సరైన భద్రత చేకూరగలదు. ద్విపక్ష హామీలంటే, అది రక్షణకూటాల్లో చేరడమన్నమాటే అని విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు లోక్ సభలో ఒకరడిగిన ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

చైనా జరుపుతున్న అణ్వస్త్ర పాటవ పరీక్షల వల్ల కలుగుతున్న పరిణామాల్ని, ప్రభుత్వం యెప్పటి కప్పుడు సమీక్షిస్తూ వుంది. చైనా దాలు ప్రమాదాన్ని కూడా దృష్టిలో పెట్టుకొంటున్నది. అని ఆయన అన్నారు.

దక్షిణ ఆసియా అణ్వస్త్రరహిత మండలంగా యేర్పాటు కావాలనే ప్రతిపాదనను భారతదేశం సమర్థిస్తున్నది. అయితే, చైనా అణ్వస్త్రాలను తయారుచేస్తున్నందున, పాకిస్థాన్ మాత్రమెందే నూవనకు కన్పించడం లేనందున, యీ ప్రతిపాదన ఆచరణలోకి రాకుండా పోతున్నది. అని ఆయన చెప్పారు.

భారతదేశంకూడా అణ్వస్త్రాలను తయారు చేసుకోవలసిందే అని కొందరు సభ్యులు వాదించారు.

అగ్నిబాధితులకు అడ్వాన్సు జీతం

ఇవ్వాలని ఆర్. టి. సి. కార్మికులయూనియన్ విజ్ఞప్తి

విజయవాడ, మే 16

విజయవాడలో అగ్నిప్రమాదాలకు గురై ఇండ్లను అస్తిపోగొట్టుకొన్న రోడ్‌రవాణా కార్పొరేషన్ సిబ్బంది నానా బాధలకు గురవుతున్నారని అందుచేత, వారి పరిస్థితులు మెరుగుపరచుకొనుటకుగాను ప్రతి ఉద్యోగికి రు. 100 లు ఉచిత సహాయంగాను, 3 నెలల జీతం అడ్వాన్సుగాను యిస్తాం యుక్త ఉత్తర్వులు జారీచేయాలని కోరుతూ నేడు రోడ్ రవాణా కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ వి. టి. రాజారావుకి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగార్కి, శ్రీ వి.పి. రామానాయుడుగారికి, ఆర్. టి. సి. యంప్లాయీస్ యూనియన్ కృష్ణా బ్రాంచి కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు అర్జంటు టెలిగ్రాంలు పంపించారు. టెలిగ్రాంనకలు యూనియన్ ప్రధాన కార్యదర్శికి గూడా పంపించబడింది.

జాన్సన్ విధానాలను నిరసిస్తూ వైట్ హౌస్ ముందు 10 వేలమందికి పైగా అమెరికన్ల ప్రదర్శన

వాషింగ్‌టన్, మే 16

వియత్నాంలో అమెరికా దురాక్రమణయుద్ధం అంతంకావాలని డిమాండ్‌చేస్తూ నిన్న యిక్కడ 10 వేలమందికిపైగా అమెరికా ప్రజానీకం అధ్యక్ష భవనంముందు ప్రదర్శనలు జరిపారు

హాలెండ్ దేశంలోని అమ్‌స్టర్‌డాం పట్టణంలో అమెరికా కాన్సులేట్ ముందు వియత్నాంలో అమెరికా విధానాన్ని నిరసిస్తూ జరిగిన ప్రదర్శన సందర్భంలో నిన్న త్రి 13 మంది డచ్చి యువకులను అరెస్టుచేశారు.

వియత్నాం యుద్ధం అంతంకావాలని నినాదాలిస్తూ 10 వేలమందికి పైగా అమెరికా ప్రజానీకం అమెరికన్ అధ్యక్షభవనం వైట్ హౌస్ ముందు గంటన్నరపాటు ప్రదర్శనలు జరిపారు.

సహేతుకమైన అణ్వస్త్రవిధానాన్ని అవలంబించాలని కోరుతూ అమెరికాలో జాతీయోద్యమాన్ని నడుపుతున్న 'సానే' సంస్థ అధ్వర్యాన ఈ ప్రదర్శన జరిగింది.

వియత్నాంనుండి అమెరికా తక్షణం వైదొలగాన్న డిమాండ్‌ను గట్టిగా బలపరిచే హార్వర్డు యూనివర్సిటీ ప్రొఫెసర్ స్టార్స్ హ్యూగెస్ ఈ సందర్భంలో సమీకృతమైన జనసందోహాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ శాంతి వాదుల ఆశయాలను రాజకీయవర్గాలలో నలుగురికి పెంపొందుతున్న దన్నారు. ఆయన ప్రత్యేకించి డెమోక్రటిక్‌పార్టీ సెనేటరు రాబర్టు కెన్నెడీ: విలియం ఫుల్‌బ్రైట్, మోర్స్, ఎన్నెస్టు గ్రూనింగ్‌లను చేర్చారు. వీరు శాంతివాదుల ఆశయాలను బలపరుస్తున్నారన్నారు.

ఈ ప్రదర్శనలు "వియత్నాంలో యుద్ధం అంతం కావాలి" అన్న నినాదాలు రాసిన పోస్టర్లతో పాటు ఈ సెనేటర్ల పేర్లు రాసిన పోస్టర్లనుసైతం ప్రదర్శించారు. వియత్నాంలో అమెరికా దురాక్రమణ యుద్ధాన్ని నిరసిస్తూ అమెరికాలో జరిగిన ప్రదర్శనల్లో ఇలాంటి పోస్టర్లు ప్రదర్శించడం ఇదే ప్రథమం.

హాలెండ్‌లో అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు

అమ్‌స్టర్‌డాంలోని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయం ముందు 150 మందికి పైగా డచ్చి యువకులు వియత్నాంలో అమెరికా దురాక్రమణను నిరసిస్తూ వైరాయింపు ప్రదర్శనలు జరిపారు.

ఈ ప్రదర్శనలో కాన్సులేట్ కార్యాలయాన్ని కాపలా కాస్తున్న పోలీసులు 10 మంది యువకులను అరెస్టు చేశారు.

తరం ప్రదర్శకులు అమెరికా కాన్సులర్ జనరల్ యింటికి వెళ్ళి వియత్నాంలో అమెరికా సాగిస్తున్న ఘాతుక చర్యలను నిరసన తెలుపుతూ ప్రదర్శనలు సాగించారు. ఆ యింటికి సమీపంలోని హిల్టన్‌హోటల్‌పై ఉన్న అమెరికా పతాకాన్ని ప్రదర్శకులు నిరసనగా తొలగించి వేయ ప్రయత్నించారనే సాకుతో మరో ముగ్గురు డచ్చి యువకులను పోలీసులు అరెస్టు చేశారు.

గత రెండు వారాల క్రితం అమెరికా కాన్సుల్ జనరల్ కార్యాలయం ముందు జరిగిన అమెరికా వ్యతిరేక ప్రదర్శనల సందర్భంలో ప్రదర్శకులు ఈ కార్యాలయం కిటికీలను బద్దలు చేశారు.

పంజాబ్ పునర్విభజన బిల్లు పరిశీలన వాయిదా

లోక్‌సభలో అవసరమైన కోరంలేనందున

న్యూఢిల్లీ, మే 16

లోక్‌సభలో అవసరమైన మూడింట రెండువంతుల మంది సభ్యులు లేనందున రాజ్యాంగ సవరణబిల్లును లోక్‌సభ నేడు చర్చకు తీసుకోలేక పోయింది.

ఈ బిల్లు పంజాబ్‌రాష్ట్ర పునర్విభజనను సంబంధించినది.

దీనిలో ఒక సభ్యుడులేచి ప్రస్తుత లోక్‌సభ సమావేశంలో పంజాబీ సూబా విషయమై ఇంతకన్నా అవసరంగా ఏమీ చేయలేం అని ప్రశ్నించారు.

దీనికి స్పెజిఫై చెంచీనుండి సమాధానమేదీ రాలేదు.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 16

ఈ రోజు మధ్యాహ్నం 3—00 గంటలకు విజయవాడలో ఉష్ణోగ్రత 116 ఫారిన్ హీట్ డిగ్రీలు ఉంది

రేడియో, టెలివిజన్ నిర్వహణకు వేర్వేరు కార్పొరేషన్లు

చాందా కమిటీ సిఫారసు

న్యూ ఢిల్లీ, మే 16

ఆల్ ఇండియా రేడియో, టెలివిజన్ సర్వీసులను నిర్వహించడానికి స్వయం పరిపాలనాప్రతిపత్తిగలిగిన రెండువేర్వేరుచట్టబద్ధ కార్పొరేషన్లను ఏర్పాటుచేయాలని చాందా కమిటీ సిఫారసుచేసింది.

ప్రసార సాధనాల విషయంలో సిఫారసులు చేయడానికి ఈ కమిటీ ఉద్దేశింపబడింది.

రేడియో, టెలివిజన్ పనితీరుపై ఈకమిటీ సమర్పించిన నివేదికను సమాచార ప్రసార శాఖామంత్రి శ్రీ రాజబహదూర్ నేడు పార్లమెంటు ఉభయ సభలకూ సమర్పించారు.

పంజాబ్ పునర్విభజన బిల్లు పరిశీలన వాయిదా

లోక్‌సభలో అవసరమైన కోరంలేనందున

న్యూ ఢిల్లీ, మే 16

లోక్‌సభలో అవసరమైన మూడింట రెండువంతుల మంది సభ్యులు లేనందున రాజ్యాంగ సవరణబిల్లును లోక్‌సభ నేడు చర్చకు తీసుకోలేక పోయింది.

ఈ బిల్లు పంజాబ్‌రాష్ట్ర పునర్విభజనను సంబంధించినది.

దీనిలో ఒక సభ్యుడులేచి ప్రస్తుత లోక్‌సభ సమావేశంలో పంజాబీ సూబా విషయమై ఇంతకన్నా అవసరంగా ఏమీ చేయలేం అని ప్రశ్నించారు.

దీనికి స్పెజిఫై చెంచీనుండి సమాధానమేదీ రాలేదు.

రాజస్థాన్ ఎడారిలో అమెరికా గూఢచారి శాఖ చర్యలు

రాజ్యసభలో పలువురి ఆందోళన

న్యూఢిల్లీ, మే 16

రాజస్థాన్ ఎడారిలో ఖగోళ పరిశోధనం పేరిట అమెరికా గూఢచారిశాఖ జరుపుతున్న కార్యకలాపాల గురించి యీ రోజు రాజ్యసభలో పలువురు సభ్యులు ప్రభుత్వాన్ని ప్రశ్నలతో ముంచెత్తారు.

రాజస్థాన్ ఎడారి ప్రాంతములో దూరి గురించిన పరిశోధన అనే పేరిట యీ తతంగం సాగుతున్నట్లు న్యూయార్క్ టైమ్స్ పత్రిక వెల్లడించిన సమాచారం ఆధారంగా సభ్యులు యీ ప్రశ్నలడిగారు.

ఈ వ్యవహారంలో అమెరికా గూఢచారి శాఖకు సంబంధం వున్నట్లు తమ కేలాంటి అనుమానమూ లేదనీ, ఆ ప్రాంతంలో జరుగుతున్న పరిశోధన ఉమ్మడి కార్యక్రమమేనని విమానయానశాఖ సహాయ మంత్రి శ్రీ పునాచా జవాబు చెప్పారు.

శ్రీయుతులు యం. పి. ధర్గదా, యం. యస్, సిద్ధ సభ్యుడుషికి తెచ్చే తీర్మానానికి సమాధానం యిస్తూ అంతకుముందు డిప్యూటి మంత్రి శ్రీమతి జహాంబాన బైపాల్ సింగ్ యీ పరిశోధన కార్యక్రమం గురించిన వివరాలు సభకు తెలియజేశారు.

అమెరికాలోని విస్కాన్సిన్ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ బ్రైనన్ అనే అమెరికన్ నాయకత్వాన యీ పరిశోధన కృషి జరుగుతున్నది అని అమె చెప్పారు.

బ్రిటన్‌లో 62 వేలమంది వాణిజ్య నౌకా కార్మికుల సమ్మె

హెచ్చు వేతనాలకోసం పని గంటల తగ్గింపుకోసం

లండన్, మే 16

బ్రిటన్‌లో 62 వేలమంది వాణిజ్య నౌకా కార్మికులు నిన్న అర్ధరాత్రినుండి నిరవధికంగా సమ్మె ప్రారంభించారు. దానితో బ్రిటన్ సముద్రాంతర వాణిజ్యం యావత్తు స్తంభించిపోయే పరిస్థితి ఏర్పడింది. ఓడరేవులన్నీ బంద్ అయినవి. 2½ లక్షల వాణిజ్యనౌకలు నిలిచిపోయినవి.

ఎగుమతులను ప్రోత్సహించే బందుకు తలపెట్టిన ఉద్యమానికి దెబ్బ తగ్గుతుందనుకూ అంటూ ప్రధాని విల్సన్ తుదిక్షణంలో కార్మికులను బెదిరిస్తూ ఒక హెచ్చరిక చేశారు. అయినా కార్మికులు లక్ష్యపెట్టలేదు.

తమ పనిగంటలను వారానికి 50 నుండి 40 కి తగ్గించాలనీ, వారానికి 14 పౌండ్లగ్రాస్ మీదాలపేతనం నిర్ణయించాలనీ కార్మికులు కోరుతున్నారు.

ఈ సమ్మె మూడు వారాలపాటు జరగవచ్చునని వాణిజ్య వర్గాలవారు అందనా వేస్తున్నారు. లోహ పరిశ్రమలలో పెద్ద అడ్డంకి యేర్పడగలదనీ, దుకాణాలు వారం రోజుల్లో వంట్లు కూరగాయల ధరలు బాగా పెరగగలవనీ పత్రిక సంపాదకులు చెబుతున్నారు.

సమ్మె ప్రారంభానికి ముందు మూడు వారాలపాటు సంప్రతింపులు, రాజీ రాయబారాలు జరిగినా ఫలితం లేకపోయింది.

మూడు సంవత్సరాల వ్యవధిలో దళాల వారీగా పని గంటలను తగ్గిస్తామని యజమానులు చెప్పారు. పనివారి యూనియన్ యిందుకు సమ్మతింపలేదు. పని గంటలు తగ్గింపు వెంటనే అమలు జరగాలని కోరింది.

లండన్ రేవులో అప్పుడే 52, సౌతాంప్టన్, లివర్‌పూల్, హుల్, బెల్ఫాస్ట్, గ్లాస్గో, కార్డిఫ్, బ్రిస్టల్ రేవుల్లో మరో 200 ఓడలు నిలిచిపోయాయి.

ఈ సమ్మె ప్రారంభమయ్యే సమయంలో ఈ నావికుల్లో 29 వేల మంది సుమారు దూర దేశాల రేవుల్లోనూ, సముద్రం మీద ప్రయాణాల్లోనూ వున్నారు. ఈ పరిస్థితికి వీరంతా తమ నౌకలతో బ్రిటన్ చేరుకోగలరని. అప్పటికే సమ్మె పరిస్కారం కాకపోతే, ఎదిరిత మరింత విషమంగా పుండుగలదని. అధికారులు. వాణిజ్య వర్గాలవారు అంచనా వేయడమే కాకుండా వారు ఆందోళన పడుతున్నారు.

గత 55 సంవత్సరాల కాలంలో బ్రిటిష్ వాణిజ్య నౌకా కార్మికులు సమ్మె చేయడం యిదే మొదటి సారి.

విద్యా ప్రమాణాల అభివృద్ధికి ఉపాధ్యాయుల వేతనాల పెంపు

అవసరమేనని రాష్ట్ర విద్యామంత్రి ఒప్పుకోలు: 2 వేల మంది ప్రతినిధులతో ప్రవేశ్ విద్యా మహాసభలు ప్రారంభం

[విశాలాంధ్ర విలేకరి]

గుంటూరు, మే 16

ఉపాధ్యాయుల వేతనాల పెంపుదలవల్ల విద్యా ప్రమాణాలు పెరుగుతాయనే మాట వాస్తవమేనని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ బలరామిరెడ్డి నేడిక్కడ రాష్ట్ర విద్యా మహాసభలను ప్రారంభిస్తూ అంగీకరించారు.

అయితే ఉపాధ్యాయుల వేతనాల పెంపుదలను హెచ్చించే విషయంలో ప్రభుత్వ వనరులను దృష్టిలో పుంచుకొని సిఫారసులు చేయడం అవసరమన్నారు.

ఉపాధ్యాయుల వేతనాల విషయంలో కేంద్ర ప్రభుత్వం కొన్ని సిఫారసులను చేస్తున్నదని, కానీ కేంద్రం ఊరకనే సిఫారసులు చేసినందువల్ల ప్రయోజనం లేదనీ, వీటిని రాష్ట్ర ప్రభుత్వం అమలు జరపాలంటేతగిన ఆర్థికసహాయం కేంద్రం ఇవ్వాలనీ అన్నారు.

నేడిక్కడ అత్యుత్సాహవాతావరణంలో ఆంధ్ర క్రిస్టియన్ కళాశాల ఆవరణలో ప్రదేశ్ టీచర్స్ యూనియన్ మహాసభలు ప్రారంభమైనాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి దాదాపు 2 వేల మంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరైనారు.

మహాసభ ప్రారంభంలో ప్లాకార్డు సభ్యుడు శ్రీ రామ వెంగళరెడ్డి జాతీయ పతాకాన్ని, శ్రీ టి. సూర్యప్రకాశరావు టీచర్స్ యూనియన్ పతాకాన్ని, శ్రీపతి పుచ్చేస్కౌట్ పతాకాన్ని ఆవిష్కరించారు. అభ్యర్థన సంఘాధ్యక్షులు, జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ పేదూరి నాగేశ్వరరావు స్వాగత వచనాల అనంతరం రాష్ట్ర విద్యాశాఖామంత్రి శ్రీ బలరామిరెడ్డి మహాసభను ప్రారంభించారు. ఈ మహాసభలకు శ్రీ బలరామిరెడ్డి గారే అధ్యక్షత వహించారు.

ఇంటర్మీడియట్ సిలబస్ హెచ్చుస్థాయిలో ఉన్నదనే విమర్శను ప్రస్తావిస్తూ ఈ విషయం సరికాదనీ, ఇతరరాష్ట్రాలలోనిసిలబస్సు పరిశీలిస్తే మన రాష్ట్రంలో ఈ సిలబస్ హెచ్చుస్థాయిలోలేదనీ పైగా బాగా వెనుకబడి వున్నదనే విషయం స్పష్టమౌతుందని శ్రీ బలరామిరెడ్డి అన్నారు.

విద్యా ప్రమాణాలు

ప్రాథమిక విద్యాస్థాయిలో ఉన్నత ప్రమాణాలను సాధిస్తేనే విద్యారంగంలో ఉన్నత ప్రమాణాలు సాధ్యమనే విషయాన్ని ఉపాధ్యాయులు గుర్తించాలన్నారు.

విద్యారంగంలో ఉన్నత ప్రమాణాలు సాధించేందుకు ప్రభుత్వమూ, ఉపాధ్యాయులు ఏంచేయాలో ఈ మహాసభ పరిశీలించి సూచించాలన్నారు.

మన రాష్ట్రంలో ప్రాథమికవిద్య నభ్యసిస్తున్న విద్యార్థులు 16 లక్షల 50 వేల మంది దాకా వుంటున్నప్పటికీ వారిలో కొద్దిమంది మాత్రమే ఉన్నత విద్యాస్థానికి చెళ్ళగలుగుతున్నారనీ, ఇలా జరగడమంటే విద్యావ్యాప్తికోసం కేటాయింపబడుతున్న ధనంలో అత్యధికభాగం నిరుపయోగపడుతున్నట్లేనని స్పష్టపడుతున్నదనీ ఆయన అన్నారు.

ప్రాథమిక పాఠశాలల దుస్థితి

ప్రాథమిక పాఠశాలల్లో అత్యధికభాగం ఒక ఉపాధ్యాయుడు కలిగిన పాఠశాలలేనని వీటిలో అత్యధికులు హయ్యర్‌గ్రేడ్ ఉపాధ్యాయులేననీ ఆయన అన్నారు.

ప్రాథమిక విద్యాస్థాయిలోనే సైన్సు, ఇంగ్లీషు మున్నగు అంశాలు బోధించాలంటే ఈ హయ్యర్‌గ్రేడ్ ఉపాధ్యాయులు స్థాయి చాలదని, హయ్యర్‌గ్రేడ్ ఉపాధ్యాయులుగల ప్రాథమిక పాఠశాలల్లో ఒకటినుండి మూడవ తరగతివరకే విద్యాబోధన ఉండాలనేది తన అభిప్రాయమన్నారు. ఈ సూచనను ఈ మహాసభ పరిశీలించి తగిన సిఫారసు లుచేయవలసినదిగా కోరారు.

రాష్ట్రంలోని కొన్ని పాఠశాలల్లో మంచి ఫలితాలు వస్తున్నాయనీ. మరికొన్నింటిలో ఈ పరిస్థితిలేదనీ దీనికి కారణమేమిటో ఈ మహాసభ పరిశీలించి సిఫారసులు చేయాలనీ అన్నారు.

విద్యాప్రమాణాలు పెరిగాయా లేదా అనడం వివాదాస్పదమైన విషయమనీ, విద్యా ప్రమాణాల పెంపుదలకు ఉపాధ్యాయులు కృషిచేసి తమ శక్తిసామర్థ్యాలను పెంచుకొని విద్యార్థుల భావి పురోభివృద్ధికి బాటలు వేయాలన్నారు.

పాఠశాలల్లో బోధన పరికరాల లోటు వున్నమాట యథార్థమేననీ, కానీ అవున్నవాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు మూలంకషంగా బోధించడంద్వారా ఉపాధ్యాయులు విద్యా ప్రమాణాల పెంపుదలకు కృషి చేయాలన్నారు.

విద్యా ప్రమాణాలు చాలా తక్కువగా ఉన్న దశలో పని రోజులు తగ్గించడం సమంజసం కాదన్నారు.

హిందీ పండితుల స్థితిగతులు

హిందీబోధనను ప్రాథమికవిద్యాస్థాయిలో గాక, సెకండరీ పాఠశాలలో మాత్రమే బోధించాలన్నారు.

హిందీ పండితుల వేతనాల విషయంలో కేంద్రప్రభుత్వంతోసంప్రదించితగు నిర్ణయం గైకొనబడుతుందన్నారు.

సెలక్షన్ గ్రేడ్ టీచర్ల విషయంలో ఆంధ్ర, తెలంగాణాలమధ్య వ్యత్యాసం తొలగింపునకు అవరణ యోగ్యమైన చర్యలు గైకొనబడగల వన్నారు.

అనంతరం వివిధ సంఘాల తరపున నాయకులు ఈ మహాసభకో సందేశాలిచ్చారు.

పని రోజులు హెచ్చింపువల్ల విద్యాప్రమాణాలు పెరగవు

ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ సంఘాధ్యక్షుడు శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య సందేశం ఇస్తూ పనిరోజులు పెంచినందువల్ల విద్యా ప్రమాణాలు పెరుగుతాయని అనుకొనడం పూర్తిభ్రమపడినట్లు. గతంకన్న ఇప్పుడు పని రోజులు పెంచినప్పటికీ విద్యా ప్రమాణాలు పెరిగిందేమీలేదన్నారు.

ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను త్వరితగతిని పరిష్కరించాలన్నారు.

ఈ మహాసభ జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ శ్రీ టి. యస్. ప్రకాశం సందేశం ఇచ్చారు.

స్కౌట్స్, గైడ

విశాలాంధ్ర

నదీ జలాల ఒప్పందాన్ని తిరగదోడే ప్రసక్తి కూడదు

కృష్ణా - గోదావరి నదీజలాల పంపకం గురించి 1951 లో జరిగిన ఒప్పందం ద్వారా' ఆంధ్రప్రదేశ్ వాటాకు 938 శతకోటి ఘనపుటడుగులు నీరు లభించింది. 25 సంవత్సరాల అనంతరం తప్పితే, ఈ ఒప్పందంలో ఎట్టి మార్పులు చేయడానికివీలులేదని ఒప్పందంలో ఉన్న షరతు. కాని, నదీ జలాల భాగస్తులైన మైసూరు, మహారాష్ట్రాలు ఈ పంపకంలో తమకు ఏదో అన్యాయం జరిగిందంటూ ఈ ఒప్పందాన్ని తిరగదోడాలని ఆందోళన చేయడం, అందుకు కేంద్ర ప్రభుత్వం దురదృష్టవశాత్తు తలఒగ్గడం జరిగింది. ఇందుపై ఆనాటి కేంద్రఇరిగేషన్ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం 1963లో ఒక తాత్కాలిక అవార్డును ఇచ్చారు.

దీనివలన ఆంధ్రకు 130 శతకోటి ఘనపుటడుగుల నీటిని కోత పెట్టడం జరిగింది. కేంద్ర ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్‌కు తగినంత పలుకుబడి లేకపోవడం, ఇతరులు అనేక రకాల రాజకీయ ఒత్తిడులు సాగించి తమపంతం నెగ్గించుకోవడమే ఇందుకు కారణం.

ఈవిధంగా 1951 ఒప్పందాన్ని పుష్కరం గడవకుండానే తిరగదోడటం ఆంధ్రప్రదేశ్‌కు యెంతో అన్యాయం కాగా, ఇప్పుడు మళ్ళీ ఈ పంపకాన్నికూడా తిరగదోడించే ప్రయత్నాలు జరుగుతూండటం చాలా శోచనీయమైన విషయం.

నదీజలాల వివాదం ఫలితంగా, రాష్ట్రాల మధ్య లేనిపోని వైమనస్యాలు పెరగకుండా చేయాలనే దృష్టితో 1963 తాత్కాలిక అవార్డును ఆంధ్రప్రదేశ్ అంగీకరించడమే ఒక బలహీనతగా ఎంచుతున్నట్లు కనబడుతూంది. తేనోళ్ళక్షంలో శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం అవార్డు ఇచ్చి మూడేళ్లగడిచిందో లేదో మళ్ళీ మరోసారి ఈ విషయాన్ని మధ్యవర్తి పరిష్కారానికి పంపాలన్న సూచనతో నేటి కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ హైద్రాబాద్ రావలసిన అవసరంఏమిటి?

వివాదాలపై ప్రత్యక్ష సంప్రతింపులు అన్నివిధాలా ప్రయోజనకరమే. అందులో సందేహంలేదు. కాని నేడు శ్రీ ఫక్రుద్దీన్ జరుపనున్న సంప్రతింపుల వెనుక గల యోచనా విధానం ఏమిటన్నదే ప్రశ్న.

1951 ఒప్పందానికి రక్షణలేక, 1963 అవార్డును రక్షణలేక ఇప్పుడు మళ్ళీ మరోసారి మధ్యవర్తి పరిష్కారం అంటే, నదీ జలాలను మూడోసారి పంచాలనడం ఆంధ్రకు మరోసారి అన్యాయం తలపెట్టడం తప్ప వేరుకాదు. శ్రీ ఫక్రుద్దీన్ అలీ సంప్రతింపుల వెనుకగల ఉద్దేశ్యం ఇదే.

15 వ తేదీన హైద్రాబాద్‌లో శ్రీ ఫక్రుద్దీన్ అలీ జరిపిన సంప్రతింపుల సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన వాదనలను సమర్థవంతంగా ఆయనకు వివరించడం హర్షింపదగిన విషయం.

1963 ఎవార్డులో చేర్కొన్నదానికంటే కృష్ణా - గోదావరి నదుల్లో ఎక్కువ ప్రమాణంలో నీరు లభ్య మవుతున్నట్లు తేలితేనే తప్ప, యీ ఎవార్డును సవరించే ప్రసక్తి లేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర మంత్రికి స్పష్టం చేసింది. 1963 ఎవార్డును కూడా తాత్కాలిక సర్దుబాటుగానే తాము ఆమోదించామనీ. 1951 ఒప్పందాన్ని సవరించడానికి తాము ఎంత మాత్రం అంగీకరించ బోమని తెలియజేసింది. నదీ జలాల గరిష్ట వినియోగం ఏ మండలంలో ఎక్కువ సాధ్యమో, ఈ మండలం ఎక్కడ విస్తృతమో దానిని బట్టి ఈ జలాల పంపకం నిష్పత్తిఉండాలనీ, నదికి నీరు లభింపజేసే ప్రాంతం ఎంత పున్నదనే అంశం ప్రాతిపదికకాదనీ తెలియజేసింది.

ప్రత్యక్షానుభవాన్నిబట్టేకాక నిష్పక్షిపాతంగా చూసే ఎవరైనా ఈవాదనలు సూటికి నూరుపాళ్లు సమంజసమని అంగీకరించుతారు. ఎందుకంటే కృష్ణా - గోదావరి నదుల ఎగువ భాగం నదీ జలాల గరిష్ట వినియోగానికి అనువైన ప్రాంతం కాదు. నదికి నీరు లభింపజేసే ఇట్టిప్రాంతం మైసూరు, మహారాష్ట్రాలలో యెక్కువగా ఉండవచ్చు. కాని ఈ పర్వతాలు, పీఠభూములు దాటి మైదాన ప్రాంతంలో నది ప్రవేశించిన చోటు నుండే, సాగుకులాయకైన భూమి ఉంటుంది. ఇది ప్రకృతి సిద్ధంగా ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువగా ఉన్నది. అందుచేత ఈరెండు నదుల జలాల్లో గరిష్ట వినియోగం ఆంధ్రప్రదేశ్‌లోనే అయివుండగా, దేశానికి అదనంగా పంటలు పండించి ఇవ్వడానికి యీ నదీజలాలు నే డెంతో అవసరమై ఉండగా మైసూరు, మహారాష్ట్రాలు ఇందుకు పేచీ పెట్టడం విచిత్రం.

నదికి నీరు లభింపచేసే ప్రదేశం తమప్రాంతంలోఎక్కువఉందిగనుక, తమకు ఈ నదీజలాల్లో ఎక్కువ భాగం రావాలనడం మొత్తం దేశ ప్రయోజనాలకు కాక రాష్ట్రీయ దురభిమానంతో తగవు పెట్టడమే అవుతుంది. విదేశాలనుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోనవసరంలేకుండా స్వయం సమృద్ధిని సాధించాలన్న లక్ష్యానికి కూడా ఇది పూర్తిగా విరుద్ధమే.

అంతకంటే అన్యాయం, కృష్ణా నదీ జలాల్లో సుమారు 13 లేదా 15 లక్షల ఎకరాల భూమిని సాగు చేయడానికి వీలైనంత నీటిని మహారాష్ట్ర ప్రభుత్వం కోయినా జల విద్యుత్ ప్రాజెక్టుకై పశ్చిమానికి మళ్ళించాలని కోరుతోంది. దేశానికి విద్యుదుత్పత్తి అవసరమే గాని ఇంత నీటిని పశ్చిమానికి మళ్ళించి అరేబియా సముద్రం పాలుజేయడం, ఆ నీటిని అధికారోత్పత్తికి గాకుండా చేయడం కాదా? ఆంధ్ర ప్రభుత్వమేగాక, శ్రీ ఫక్రుద్దీన్ ఆలీకి మెమొరాండాలు సమర్పించిన ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘం, తదితరులు కూడా ఇది పూర్తిగా అసమంజసమని తమ ప్రాతికూల్యాన్ని తెలియజేశారు.

ఈ సంభాషణలు, విజ్ఞప్తుల అనంతరం శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ హైద్రాబాద్‌లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు అంగీకరిస్తేనే 1951 ఒప్పందం సవరణ సాధ్యమనీ అన్నారు.

నదీ జలాల గరిష్ట వినియోగం ప్రాతిపదికపైనే 1951 ఒప్పందం జరిగింది కనుక, దేశ మొత్తం ప్రయోజనాల దృష్ట్యా ఈ ఒప్పందమే ఉత్తమోత్తమమైనది కనుక ఆంధ్ర ప్రభుత్వం ఈ ఒప్పందం సవరణకు అంగీకరించవలసిన అవసరం యెంత మాత్రం లేదు. శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ ఇప్పుడు కొత్తగా మధ్యవర్తిత్వం నెరపవలసిన అగత్యం అంతకంటే లేదు. ఈ విషయంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎట్టి పత్తిడులకు లొంగనవసరం లేదనీ, 1951 ఒప్పందాన్ని తిరగదోడరాదన్న ఆంధ్ర ప్రజాభిప్రాయానికి అచ్చి తంగా కట్టుబడి ఉండాలనీ కోరుతున్నాం.

తాష్కెంట్ సరళిలో ఉభయవియత్నాంల మధ్య సమావేశం

సోవియట్ ప్రయత్నించగలదని అమెరికా పత్రిక న్యూస్‌వీక్ జోశ్యం

న్యూయార్క్, మే 15

భారత - పాకిస్తాన్ దేశాల మధ్య తాష్కెంట్‌లో జరిగిన సమావేశ సరళిలో ఉత్తర, దక్షిణ వియత్నాముల మధ్య సమావేశం ఏర్పాటుకు సోవియట్ యూనియన్ ప్రయత్నించ గలదని అమెరికా వారపత్రిక 'న్యూస్‌వీక్' నేడు జోశ్యం చెప్పింది.

దక్షిణ వియత్నాంలో నూతన పరిపాలన ఏర్పడిన నిమ్మట ఈప్రయత్నం జరుగవచ్చునని ఈ పత్రిక రాసింది.

పోర్టుసయీద్‌లో కొసిగిన్‌కు ఘన స్వాగతం

పోర్టుసయీద్, మే 15

సోవియట్ ప్రధాని కొసిగిన్, అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాజర్‌తో కలిసి నేడిక్కడకు వచ్చినసందర్భంగా బాలదాలికలు గులాబీ పుష్పగుచ్చాలను సమర్పించారు. నౌకలు పైరన్లను మ్రోగించాయి. జెట్ విమానాలు గౌరవార్థంగా వీరి నౌకపై ఎగిరాయి.

1956 సూయజ్ ఘర్షణ సందర్భంగా మృతిచెందిన ఈజిప్టు జాతీయుల సమాధులపై పుష్పాలను వుంచి, ఒకనిముషం మౌనాన్ని పాటించారు.

కొసిగిన్‌తో యెమెన్ ప్రధాని భేటి

సోవియట్ ప్రధాని కొసిగిన్‌తో నేడు యెమెన్ ప్రధాని హస్-ఇబ్-ఇమ్రి నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం యెమెన్ పరిస్థితిపై చర్చలు జరిపినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

బెంగాల్ లేఖ

మార్క్సిస్టు కమ్యూనిస్టు పోలిట్ బ్యూరో అయోమయ స్థితి

సిద్ధాంత సమస్యల దాటవేత: ఎన్నికల ఎత్తుగడలపై విభేదాలు

(విశాలాంధ్ర విలేకరి)

కలకత్తా, మే 16

తమ నాయకులంతా విడుదల అయ్యాక మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీవారి పోలిట్ బ్యూరో ఈనెల మొదటివారంలో కలకత్తాలో సమావేశమైంది. ముందు 7 వ తేదీ నుండి 10 వ తేదీవరకు సమావేశం చేయదున్నారు. వర్షాలుఅకస్మికంగా కురిసిపోతే మరో రోజుహూడా అదనంగా సమావేశమైనారు. అయినా పార్టీ ముందున్న ప్రధాన సమస్యలు వేటి గురించిహూడా నిర్ణయాలకు రాలేక, వాటన్నింటినీ కేంద్ర కమిటి సమావేశానికి నివేదించాలని నిర్ణయించుకున్నారు. కేంద్ర కమిటి సమావేశం జూన్ మొదటి వారంలో ఆంధ్ర ప్రదేశ్‌లో జరపాలనుకున్నారు.

అయితే వారు ఒకసందిగ్ధమైన తీర్మానాన్ని మాత్రం పత్రికలకు విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీని బ్రద్దలు గొట్టి తాము వేరుపడటం సరైన చర్యేనని వారు ఆ తీర్మానంలో చెప్పుకున్నారు. దేశానికీ, దేశ ప్రజలకూ,తమకులక్ష్యాలాంగ్రెస్‌చూపినఅరాజకీయపంథా ఒక్కటే సరైనదనని, ఈచరిమిలా పరిణామాలు,అనుభవం నిర్ధారణ చేశాయని చెప్పుకున్నారు. ప్రభుత్వం తమ పార్టీపై జరిపిన దమనకాండ నిమ్నస్థాయిదనీ, తమ పార్టీ బలం యిలోధికంగా పెరిగిందనీ చెబుతూ తమ పార్టీ అనుయాయుల దృఢమనస్కతను అభినందించారు.

1967 లో జరుగనున్న జనరల్ ఎన్నికల గురించి ప్రస్తావించిన అరీర్మాన భాగంలో తమ సాధారణఎన్నికల వ్యూహం గురించి చెప్పారు. కాంగ్రెస్ దుష్పరిపాలనకుతోడు ముట్టించేకోసం "పరతంత్ర పార్టీలు" అన్నీకలిసి రావాలన్నారు. అంతేకప్పు యిప్పటికే బెంగాల్, కేరళరాష్ట్రాల్లో యేర్పడి పని చేస్తున్న వామపక్ష ఐక్యసంఘటన గురించి గానీ, వామపక్షంపధ్య ఐక్యత అవసరాన్ని గురించిగాని నిర్దిష్టంగా యేమీ చెప్పలేదు.

మరో తీర్మానంలో అత్యవసర పరిస్థితి రద్దుచేయవలసిందని డిమాండ్ చేశారు.

వీరు యిలాంటి అనిర్దిష్టమైన తీర్మానం చేసి, లేదివచ్చారంటే, అదేదో యాదృచ్ఛికంగా జరిగిందికాదు. వారిలో వారికి తీవ్రమైన భేదాభిప్రాయాలే వచ్చాయి. ప్రధాన సమస్యలపై యేర్పడిన ఈ భేదాభిప్రాయాలేవీ బయటపడకుండా వుండిపోనూలేదు.

ఎన్నికల విషయంలో మూడు ప్రధాన ధోరణులు వ్యక్తమైనట్లు తెలుస్తున్నది. ఒక ధోరణికి శ్రీ ప్రమోద్‌దాస్ గుప్తా (పశ్చిమ బెంగాల్) ప్రవక్త. తమ పార్టీకి చాలా బలం వుందనీ, ఒంటరిగానే కాంగ్రెస్‌ను ఓడించగలదనీ. అందుకని యితర పార్టీలతో సఖ్యతకోసం తాపత్రయ పడాల్సిన అవసరం యేమాత్రం లేదని అయన వాదించారు. అయినా, తమ పార్టీతో యేకీభవించే పార్టీలవారు ఎవరైనావచ్చి ప్రాధేయపడితే వారికి ఒకటో రెండో స్థానాలు విదల్చవచ్చని అయన చెప్పారు. భారత కమ్యూనిస్టుపార్టీతో మాత్రం యెట్టి పరిస్థితిలోనూ ఐక్యతగా గానీ, సఖ్యతగానీ, చివరకు సర్దుబాట్లుగానీ తగదని అయన నిష్కర్షగా చెప్పారు. కమ్యూనిస్టుపార్టీయే తమ ప్రధాన శత్రువనీ, మొట్టమొదట వామపక్షాల్లోకూడా కుదిపిపెట్ట వలసిందీ దానినే అని అయన చెప్పారు.

మద్రాసునాయకుడు శ్రీ పి. రామమూర్తి తమ స్వరాష్ట్రం గురించి మాత్రం మినహాయింపులో శ్రీ గుప్తాను సమర్థించారు. తమ రాష్ట్రంలో డి. యం. కె. అభ్యుదయ రాజకీయపార్టీగా పరిణామం చెందిందని అయన చెప్పారు. జ్యోతిబాసు, శ్రీ నంబూద్రిపాడ్‌లు మిగతా అతివాద పార్టీలతోనూ, అభ్యుదయకర పార్టీలతోనూ, సఖ్యతా, ఎన్నికల సర్దుబాట్లు అవసరమని వాదించారు. శ్రీ టి. టి. రణదివే శ్రీ హరికిషన్‌సింగ్ సుర్జీత్, శ్రీ సుందరయ్య, పట్టు విడుపు లేని పంథా సర్వత్రా, త్యాజ్యమేనన్నారు.

శ్రీ జనపవున్నయ్య, శ్రీ అజయ్‌దాస్ గుప్తాను, శ్రీ ఎకె. గోపాలన్, శ్రీ నంబూద్రిపాడ్‌నూ సమర్థించినట్లు తెలుస్తున్నది, అయితే కమ్యూనిస్టుపార్టీపట్ల విముఖత మాత్రం వారందర్నీ యేకంచేసినట్లు కన్పిస్తుంది. అదే వారి సిద్ధాంతంలో ద్యోతకమైంది, అందుకనే వారు తమ తీర్మానంలో "ప్రజలఅంతా గుర్తించిన అభివృద్ధి నిరోధక పార్టీలకంటే రివిజనిజమే (భారత కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంత, రాజకీయ పంథాను వారు పెట్టినపేరు) పెంపొందుతున్న "ప్రజాశ్రేయస్సాన్ని ఎక్కువగా తప్పుదారి పట్టించే శక్తిగల ప్రమాదం" అంటూ రాశారు, భారత రాజకీయ రంగం నుండి కమ్యూనిస్టుపార్టీని కడిచిపెట్టాలనేదే అందరి ధ్యేయం. అయితే అందుకు అనుసరించాల్సిన పద్ధతుల గురించి మాత్రమే వారిలో వారికి భేదాభిప్రాయాలున్నవి.

శ్రీయుతులు రణదివే, ప్రమోదదాస్ గుప్తాలు సిద్ధాంత సమస్యలు చర్చించాలని డిమాండు చేశారు, అయితే అందులోనూ వైవిధ్యం లేకపోలేదు. చైనా కమ్యూనిస్టుపార్టీవారి కొన్ని సిద్ధాంతవైఖరులు తప్పని శ్రీ రణదివే అభిప్రాయం. ఆయనను శ్రీ సుందరయ్య, శ్రీ సుర్జీత్ సమర్థిస్తున్నారు. శ్రీయుతులు రామమూర్తి, బసవపున్నయ్య శ్రీ గుప్తాను సమర్థిస్తున్నారు. వారు చైనా కమ్యూనిస్టు పార్టీ ఎత్తాంకిక ప్రతిపాదనలను తుచతప్పకుండా ఆమోదించి తీరాలంటారు. సిద్ధాంత విషయంగా స్పష్టతలేనిదే పార్టీపనిచేయగల్గడం అసాధ్యమనే యిరువర్గాలవారి అభిప్రాయం. జనరల్ ఎన్నికలుసమీపిస్తున్న తరుణంలోఈసిద్ధాంత చర్చలు పెట్టుకొంటే, అందువల్ల అనేక సాధక బాధకాలు పుండగలవని శ్రీయుతులు నంబూద్రిపాడ్, జ్యోతిబాసు ఉభయులూ సర్దిచెప్పి, ఆ చర్చను అంతటికో కట్టిపెట్టించినట్లు తెలుస్తున్నది.

కేంద్రకమిటి సమావేశానికి సమర్పించే బందుకు రాజకీయ, నిర్మాణ నివేదికను శ్రీయుతులు బాసు, నంబూద్రిపాడ్, ఎన్నికల పంథాను సంబంధించిన డాక్యుమెంటును శ్రీ సూర్జిత్ సిద్ధంచేయాలని నిర్ణయించబడింది.

తనమీద కొన్ని విమర్శలు చేస్తూ వచ్చిన బెంగాల్ కమిటీవారు ప్రచారంలో పెట్టిన పార్టీ లేఖ గురించి శ్రీ నంబూద్రిపాడ్ యీ సమావేశంలో చర్చకు తెచ్చినట్లు తెలుస్తున్నది.

పార్టీ కేంద్రకార్యాలయాన్ని కలకత్తాకు మార్చే విషయంలో కూడా చర్చ జరుగుతూనే సాగినట్లు తెలుస్తున్నది.

ఏ. ఐ. టి. యు. సి. సమస్య

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ పట్ల వారి వైఖరిగురించి కూడా సమావేశంలో లోతైన తర్జనభర్జనలు జరిగాయి. రామమూర్తి, బసవపున్నయ్య,ప్రమోద్‌దాస్‌గుప్తాబొంబాయి మహాసభలో తమ పార్టీకి చెందిన ప్రతినిధులు శ్రీ డాంగేసుతోలగించాలని, ఆ సమస్యమీద వాకౌట్‌పనైతం సిద్ధపడాలనివెప్పారట.ఏ.ఐ.టి.యు.సి.ని చీల్చే ప్రయత్నం కూడదని శ్రీ జ్యోతిబాసు గట్టిగా వాదించారు. శ్రీ రణదివే అయనను సమర్థించారు. మహాసభ జరిగే సందర్భంలో పార్టీ ప్రధాన కార్యదర్శి సుందరయ్య బొంబాయిలోనే పుండి, అక్కడి ప్రాక్టన్ సమావేశం జరిపి ఎప్పటికప్పుడు ఆయా పరిస్థితులకు అనుగుణంగా ఆదేశిస్తూ పుండాలని పి. బి. నిర్ణయించింది.

గమనిక

16-5-66 వ తేదీ విశాలాంధ్ర సంచికలో 2 వ పేజీ సంపాదకీయం రెండవ కాలమ్‌లో "నే అర్థరు ఉపసంహరణ జరిగిన మాట" బదులు "నే అర్థరు ఇవ్వడం జరిగిన మాట" అని ఉండాలి. గమనింప ప్రార్థన.

విజయవాడ అగ్ని బాధితుల గృహాలకు రు.20 వేల మంజూరు

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాదు, మే 15

విజయవాడ అగ్నిప్రమాదాలకు గురై నిరాశ్రయులయినవారికి గృహ నిర్మాణాలకు కావలసిన ఎడుపుబొంగులను పంపిణీ చేసేందుకు కృష్ణాజిల్లా కలెక్టరుకు రు 20 వేలు రేలాయించామని నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

పథాని సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం చేయవలసిందిగా కోయగా ప్రధానికి తాను ఒక లేఖ రాశానని ఆయన తెలిపారు.

అగ్నిప్రమాదాల కారణాలను రాష్ట్రస్థాయిలో చర్చించాలి

మంత్రి శ్రీ రాఘవులు వివరణ

విజయవాడ, మే 15

విజయవాడ, వెనమలూరులలో సంభవించిన అగ్నిప్రమాదాలకు కారణాలను పోలీసుశాఖలో రాష్ట్రస్థాయిలో చర్చించాలని వరిశీలించాలని పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రులు శ్రీ టి. వి. రాఘవులు నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

నేటి మధ్యాహ్నం యిక్కడకు వచ్చిన శ్రీ రాఘవులు అగ్నిప్రమాదాల ప్రాంతాలను సందర్శించి వచ్చిన అనంతరం పత్రికా గోష్ఠి జరిపి, దానిలో పై విషయాన్ని చెప్పారు.

కృష్ణలంక ప్రాంతంలోని భాస్కరరావు పేట కార్మికులను పరామర్శించి, వరద అక్కడే నివాసముంటాయన్న ప్రజల విజ్ఞప్తిని అయన తిరస్కరించారు.

అక్కడి ప్రజలు వారి స్వప్రయోజనాల దృష్ట్యా అంగీకరించక పోయినప్పటికికూడ వారిని విడ్తినగను ప్రాంతానికి తప్పనిసరిగా మార్చాలని మంత్రి చెప్పారు. ఈ విషయాన్ని చేబట్టడానికి డిపార్టుమెంటుఅధికారులుతాను త్వరలోనే ఉత్తర్వులిస్తానని అయన తెలిపారు.

అగ్ని ప్రమాదాల ప్రాంతాలను శ్రీ రాఘవులు సందర్శించినపుడు, ఆయనను విజయవాడ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఖుద్దూస్ జిల్లా కలెక్టరు జాన్సన్, శాసనసభ్యులు కాశాని వెంకటరత్నంలు అనుసరించారు.

ఉప ఎన్నికలు జరిపే నిర్ణయంపై తిరిగి ఆలోచించేదిలేదు

రాజ్యసభలో పథక్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 16

వచ్చే సంవత్సరంలో జరుగనున్న సాధారణ ఎన్నికల ముందుగా, పార్లమెంటు శాసనసభలు ఉపఎన్నికలు జరుపగూడదన్న తన నిర్ణయాన్ని మళ్ళీ ఆలోచించాలని ప్రభుత్వం అనుకోవడం లేదని న్యాయశాఖ మంత్రి శ్రీ జి. ఎస్. పథక్ నేడు రాజ్యసభలో చెప్పారు.

శ్రీ మక్కా గోవిందరెడ్డి ప్రశ్నకు సమాధానం చెబుతూ శ్రీ పథక్ యీ నిర్ణయం ఎన్నికల కమిషన్ తీసుకొన్నదని అన్నారు. ఎన్నికల కమిషన్ అభిప్రాయం సరైనదని ప్రభుత్వం అనుకొంటున్నదని అయన అన్నారు.

పాకిస్తాన్-భారతదేశంమధ్య శత్రుపరాయణ అగిపోయిన తర్వాత,ప్రత్యేకంగా తాష్కెంట్ ప్రకటన జరిగిన తర్వాత ఉపయెన్నికలు జరుగకూడదని యెందుకు ప్రభుత్వం అడేంచలేదు? ప్రభుత్వం పక్షంలోవున్న సభ్యులు ఎన్నికలంటే భయపడుతున్నందువల్లనే ఉప ఎన్నికలు వాయిదావేశారని మేము అనుకోవచ్చునా అని శ్రీ వాజపాయ్ ప్రశ్నించారు.

కాంగ్రెస్ సభ్యులు: మేము భయపడడం లేదు.

సభ్యుడు శ్రీ నాథ్‌పాయ్ తెలిపినకారణం సరియైనది కాదు అని పథక్ అన్నారు. ప్రభుత్వసభ్యులు ఎన్నికలలో పోటీచేయడానికి భయపడడంలేదు. ఇదిప్రభుత్వం లంగీకరించిన ఎన్నికల కమిషన్ నిర్ణయమే అని ఆయన అన్నారు.

ప్రస్తుత కాంగ్రెస్ నిర్మాణంతో సోషలిజం స్థాపన అసాధ్యం

హుగ్లీజిల్లా తిరుగుబాటు కాంగ్రెస్ కార్యకర్తల సభలో శ్రీ అజయ్‌ముఖర్జీ విమర్శ

కలకత్తా, మే 15

ప్రస్తుత కాంగ్రెసు నాయకత్వం పెద్దుజిడారి వర్గ రోద్వాటులో ప్రజాస్వామిక సోషలిజం స్థాపనకు ప్రయత్నిస్తున్నదని, ఈ పద్ధతిలోసోషలిజాన్ని స్థాపించడంఅసాధ్యమని 'బంగ్లా కాంగ్రెసు' అధ్యక్షులు శ్రీ అజయ ముఖర్జీ హుగ్లీజిల్లా తిరుగుబాటు కాంగ్రెసు కార్యకర్తల సభను ప్రారంభిస్తూ కాంగ్రెసు నాయకత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

ప్రజాస్వామిక స్వాతంత్ర్యాన్ని, సోషలిజాన్ని సంరక్షించడానికి ప్రస్తుతం కాంగ్రెస్ నిర్మాణంలోనున్న ఉద్యమాన్ని పోగొట్టడానికి పోరాడాలని విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు విధానాలలో మూలంలో తనకు బేధంలేదని. అయితే ప్రజాస్వామిక సోషలిజాన్ని స్థాపించడం ప్రజల కర్తవ్యమని, పశ్చిమ బెంగాలులో అధికార కాంగ్రెసుపార్టీ ప్రస్తుత నిర్మాణంలో అది అసాధ్యమని అయన తెలిపారు.

రానున్న జనరల్ ఎన్నికలలో పశ్చిమ బెంగాలు శాసనసభ, పార్లమెంటు స్థానాలకు 'బంగ్లా కాంగ్రెసు' పోటీ చేస్తుందని శ్రీ ముఖర్జీ పేర్కొన్నారు.

ప్రస్తుత కాంగ్రెస్ సనాతన కులవ్యవస్థ

ప్రస్తుతం కాంగ్రెసుపార్టీ సనాతన కుల వ్యవస్థ స్వభావాన్ని కలిగియున్నదని, గత కొద్ది సంవత్సరాలుగా కాంగ్రెసులో పెత్తందారీ పద్ధతి పెంపొందుతున్నదని కాంగ్రెస్ పార్లమెంటుసభ్యులు శ్రీ హరేకృష్ణమహతాబ్ యీ సమావేశంలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీని స్వతంత్రవిధానపర్చించారు.

శ్రీ మహతాబ్‌ని యీ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించారు.

పార్టీ యంత్రాంగం పెత్తందారుల అదీనంలోనున్నది. వీరికి తాళం వేయని వారికి నేడు కాంగ్రెస్ సంస్థలో స్థానం లేదని అయన చెప్పారు.

ఈ పెత్తందారీ విధానం పార్టీనే, గాకుండా, ప్రజాస్వామ్యాన్ని గూడ నాశనం జేస్తుందని అయన తెలిపారు.

అధిక ధరలు, అన్ని స్థాయిలలో నున్న అవినీతి కారణంగా గత పదిసంవత్సరాలలో ఆర్థికాభివృద్ధి మృగ్యమయిందని అన్నారు.

ఆర్థిక రంగంలో సోషలిజాన్ని తీసుకు రావడానికి అధికార పార్టీకి ప్రజాస్వామ్యం సోషలిజాలలో దృఢవిశ్వాసం వుండటం అవసరమని అయన తెలిపారు.

ఎట్టి పరిస్థితులలో గూడ భారతదేశం ప్రజాస్వామ్యాన్ని, సోషలిజాన్ని విడనాడరాదు. ఇదేనిజమైన కాంగ్రెసు వాదుల నినాదంగా వుండాలని, అన్ని త్యాగాలు చేయడానికి సిద్ధపడాలని అయన విజ్ఞప్తి చేశారు.

రాజశేఖరరెడ్డి ప్రసంగం

(6 వ పేజీ తరువాయి)

కాంగ్రెసుకు వ్యతిరేక ఐక్య సంఘటనను నిరాకరిస్తున్నారు.

శ్రీ సంకు అప్పారావు ప్రసంగం

శ్రీ సంకు అప్పారావుగారిలా అన్నారు: "మన నాయకులను, పార్టీనినిందించడమే పోటీదారి కార్యక్రమం. వ్యక్తిగత దూషణ వారు చేసినట్లుగా మనం చేయరాదు. 1963 నుండి కాంగ్రెసు వ్యతిరేక పోరాటాలు జరుగుతూవుంటే వాటిలో పాల్గొని ద్విగుణీకృతం చేయుటకు బదులు పార్టీని దీర్ఘకాలే ఎక్కువ అశక్త మాసాడు. బెంగాల్ లోను కేరళలోను జరిగిన పోరాటాలు వారి స్వంతంకాదు. అవి అతివాద పార్టీల ఐక్యతతో జరిగాయి.

బొంబాయిలో వారు లేపుదామే 2½ లక్షల మంది 13 రోజులు సమ్మె జరిపారు.

వారి వీరిక విధానాలను మన ఐక్యతా విధానాలద్వారా సమాధానం చెప్పాలి.

విప్లవ నినాదాలాన్ని వల్లించడంలోనే సరిపోదు. మన పార్టీశాఖలను నిర్మించి, సభ్యులు రాజకీయ చైతన్యాన్ని వృద్ధిచేసి, ప్రజాకార్యక్రమం చేపట్టేలా చేయాలి.

మనం ప్రజలను సమస్యలపై కదిలించి పోరాటాలలో ముందుపరోతున్నప్పుడే ప్రజలు నిజమైన ఐక్యతను నిర్మించగల్గుతారని, యీ కార్యక్రమం నెరవేర్చుటకు యీ రోజున మనం అందరం శపథం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ తమ ఉపన్యాసం ముగించారు.

అనంతరం సమావేశానికి హాజరైన పాత గ్రామస్తులు కలిసి సుమారు 1000 మంది ఎర్రజండాలు చేతబూని పోలమూరు గ్రామవీధుల్లో ఊరేగింపుచేసుకుంటూ శ్రీ కట్టిండి సూర్యనారాయణరాజు సమాధి వద్దకు పూలేగింపుగా వెళ్ళారు. ఊరేగింపు అగ్రభాగంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యవర్గసభ్యులు జెండాలతో నిలబడ్డారు.

దారిలో నేమాదుమండి 10 రెండెడ్ల బండ్లతో శ్రీలు, ఏజ్లు ఊరేగింపులోకలిశారు.

ఊరేగింపు సమాధివద్దకు చేరిన తరువాత రాష్ట్రసమితి కార్యదర్శి శ్రీ సింగం రాజశేఖర రెడ్డి ఎర్రజెండా నెగురవేశారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లాకార్యవర్గ సభ్యులు యితరులు సమాధిపై పుష్పగుచ్చాలనుంచి తమ శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీ రాజశేఖరరెడ్డి శ్రీ కట్టిండి సూర్యనారాయణరాజు జీవిత విశేషాలను చెప్పి ఆ అమరవీరుల ఆశయసాధనకు కృషి చేస్తామని మనం శపథం చేయాలన్నారు. ఊరేగింపు ఊరేగింపు పొలమూరు చేరింది.

జూన్ అంతానికి సాగర్ నీరు విడుదల సాధ్యంకాదు

శ్రీ కె. ఎల్. రావు ప్రకటన

హైద్రాబాదు, మే 15

నాగార్జునసాగరు నీటిని జూన్ నెల చివరినాటికి వదలడం సాధ్యంకాదని కేంద్ర నీటిపారుదల, విద్యుత్తు సహాయ మంత్రి డాక్టర్ కె. యల్. రావు నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

శ్రీ రావు శ్రీశైలం, నాగార్జునసాగరు ప్రాజెక్టుల పనిని పరిశీలించి నేడిక్కడకు వచ్చారు.

నాగార్జునసాగరుకు బృహత్తర సమస్యలు ఎదుర్కొంటున్నాయని, ఇటీవల జరిగిన సమ్మె పనిని స్తంభింపజేసిందని, వరదలు కూడ పనికి ఆటంకం కలిగించాయని అయన చెప్పారు.

వీటి ఫలితంగా 11 రోజులు వృథా అయ్యాయని అయన తెలిపారు.

శ్రీశైలంవద్ద కాఫర్‌డాం సరిగానే వున్నదని. ప్రస్తుతం నీటి నిలవలు డాంపైన 5 అడుగులున్నదని అయన చెప్పారు.

ప్రస్తుత ఏడాదిలో అసామాన్యమైన 2లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహంవలన ప్రాజెక్టు నిర్మాణం తత్కాలికంగా ఆలస్యమయిందని శ్రీ రావు చెప్పారు.

స్థిరమైన కాఫర్‌డాంను నిర్మించడమే శ్రీశైలం పథకం లక్ష్యం. కాఫర్‌డాం ఎగువ భాగంలో నిర్మాణం పూర్తిగానున్న సొరంగం లోనికి నీటిని మళ్ళించడం జరిగిందని అయన తెలిపారు.

మరొక 5 రోజులు గనుక నీరుతగలకపోయి వుట్లయ

మైసూర్ మినర్వా మిల్లును ప్రభుత్వం స్వాధీనపర్చుకోవాలి

కార్మికులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వానికి బెంగుళూరు కార్పొరేషన్ ఉద్యోగుల విజ్ఞప్తి

బెంగుళూరు, మే 14

మైసూరు అండ్ మినర్వామిల్స్ యజమానులు తమ మిల్లును మూసివేసి సుమారు ఏడువేలమంది కార్మికులను నిరుద్యోగానికి గురిచెయ్యడం ఘోరమని ఖండిస్తూ, ప్రభుత్వం ఆ మిల్లులను వెంటనే స్వాధీనం చేసుకొని వారికి ఉద్యోగ కల్పన చేయాలని కోరుతూ బెంగుళూరుజిల్లా కార్పొరేషన్, స్థానిక సంస్థల ఉద్యోగుల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఇటీవల బెంగుళూరు కార్పొరేషన్ పిల్చింది సుమారు ఐదు వందలమంది శ్రీ మోటా కొండయ్య అధ్యక్షతన సమావేశమై తమ సంఘం పేరును "బెంగుళూరు జిల్లా కార్పొరేషన్, స్థానిక సంస్థల ఉద్యోగుల సంఘం" అని మార్చుటకు నిర్ణయించారు. కొత్తసంఘం నెలకొల్పవలసిన అవసరాన్ని గురించి శ్రీయుతులు డి. యస్. శ్రీరాములు, బి. వి. రక్కిచలయ్య, ఐ. మారిదాసు, కె. రామస్వామి, ఎం. సి. కొండయ్య ప్రభృతులు ప్రసంగించారు. కె. రామస్వామి యూనియన్ మార్పుకు సంబంధించిన తీర్మానం ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. శ్రీయుతులు యం. యస్. కృష్ణన్, డి. యస్. శ్రీరాములు, వై. ఆర్. సత్యనారాయణగార్లను గౌరవసభ్యులుగా చేర్చుకొనుటకు నిర్ణయించారు. సంఘ న్యాయసలహాదారుగా శ్రీ యం. యస్. కృష్ణన్ నియమింపబడ్డారు.

అధ్యక్షులు: మోటా కొండయ్య, ఉపాధ్యక్షులు: శ్రీ యం. సి. కొండయ్య, వై. ఆర్. సత్యనారాయణ, సి. మునియ్య, శ్రీమతి జి. కొండమ్మ, ప్రధాన కార్యదర్శి: శ్రీ జి. యస్. శ్రీరాములు. కార్యదర్శులు: యస్. యస్. చెంచయ్య, కె. రామస్వామి, తిరుపతి. దేవ. కోశాధికారి: యస్. మునిస్వామి ఎన్నుకోబడ్డారు.

తమ సంఘాన్ని అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అనుబంధించాలని తీర్మానించారు.

మైసూరు అండ్ మినర్వామిల్స్ యజమానులు తమ ఫాక్టరీని మూసివేసి ఫ్యాక్టరీలో పని చేస్తున్న సుమారు 7000 మంది కార్మికులను, నిరుద్యోగానికి గురిచేసినందుకు సంఘం తీవ్రంగా ఖండించింది.

ప్రభుత్వం వెంటనే ఆ మిల్లును స్వాధీనం చేసుకొని, తరిగి ఏడువేలమంది కార్మికులకు ఉద్యోగ కల్పన చెయ్యవలసిందిగా విజ్ఞప్తి చేసింది. కార్మికులు సాగిస్తున్న న్యాయసమ్మతమైన పోరాటాన్ని బలపరిచింది.

ఏది సంవత్సరాలనుండి ఐదు సంవత్సరాల దాకా కార్పొరేషనులో పనిచేస్తూ యింకా తాత్కాలిక నిబ్బందిగానే వుండిపోయిన పుర్యోగులనుయశ్వంతపూర్ ఉద్యోగులతోసహా అందరినీ పెర్మనెంటు చెయ్యాలని కార్పొరేషన్‌కి విజ్ఞప్తి చేసింది. కార్పొరేషన్ అధికారులు బయటి పలుకుబళ్ళకు, ఒత్తిళ్ళకు లొంగిఫ్యూనియన్ ప్రతినిధులకు యిచ్చిన హామీలకు విరుద్ధంగా, కార్పొరేషన్‌లో ఎంతోసర్వీసు కలిగి పెర్మనెంటుకావుండా వున్నవారిని ఉద్యోగాలలోకి తీసుకోవుండా బయటవారిని తీసుకోవడం విచారకరమనీ, ఆ పద్ధతి మానుకోవాలనీకోరారు.

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శిపట్ల డిపో మేనేజర్ అపజ్ఞ

హైదరాబాద్, మే 12

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ అర్జనైజింగ్ సెక్రటరీ శ్రీ పి. కృష్ణమూర్తి పుద్యోగుల యిబ్బందుల విషయమైదర్శించుటకు తెనాలిడిపో మేనేజరు శ్రీ డి. రామకృష్ణరావును కలుసుకొనగా ఎటువంటి కారణం లేకుండగా, మాట్లాడుటకు నిరాకరించుటయేగాక, యిష్టమువచ్చినట్లు దుర్భాషలాడి వారిని అవమాన పరిచినట్లు తెలిసింది.

ఈ విషయం తీవ్రరూపం దాల్చవచ్చునని యూనియన్ వర్గాలు భావిస్తున్నాయి. యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. పి. రంగారావు తమ తీవ్ర అసంతృప్తిని ప్రకటిస్తూ, అనివార్య పరిస్థితులను నివారించుటకై కార్పొరేషన్ ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

ఈ డిపో మేనేజరు ఐ. యస్. టి. యు. సి. పైపు మొగ్గుచూపుతూ మార్చి 28వ తేదీన సమ్మెలో పాల్గొన్నవారిని అనేక ఇబ్బందులపాలు చేస్తున్నందువలన పుద్యోగులలో తీవ్రఅసంతృప్తి ప్రబలివుంది. మైనా కేంద్రయూనియన్ కార్యకర్తలతో ఈ విధమైన ప్రవర్తనతో పుద్యోగులలో మరింత తీవ్రమైన ఆందోళన ప్రబలింది.

ఈ విషయంలో వెంటనే పై అధికారులు కలుగచేసుకుని డిపో మేనేజరుపై తీవ్రచర్య తీసుకొనకపోతే మొత్తం గుంటూరుజిల్లాలో ఆర్. టి. సి. పుద్యోగుల అధికారుల సత్సంబంధాలు తెగిపోవడమేగాక ఆందోళన తీవ్ర రూపం దాల్చవచ్చును.

గోదావరిలో బాలుని మృతి

పోలవరం, మే 13

వచ్చునగోదావరి జిల్లా పోలవరంలో అతపొరుమళ్ల బాలు అనే విద్యార్థి (8 పారం) వయస్సు (15 సంవత్సరాలు) గోదావరిలో ప్రమాద వశాత్తుపడి చనిపోయినాడు. యీ విధముగా ప్రతి సంవత్సరం యీ రేవులో ప్రమాదములు జరుగుచున్నవి. వేసవిలో రేవులలో తగు రక్షణ కు ఏర్పాటు చేయుట అవసరం. (వి. వి)

పాత్రికేయులకు అనువైన వేతనాలు

గజేంద్ర గాడ్కర్ ప్రసంగం

బొంబాయి, మే 14

సమాజంలో పాత్రికేయులు, ఉపాధ్యాయులు నిర్వహించే పాత్ర ప్రాముఖ్యతను పూర్తిగా గుర్తించడం జరిగింది. ఎటువంటి ఆర్థిక ఇబ్బందులకు లోనుగాకుండా ఒడుదుడుకులు లేని జీవితాన్ని గడిపేందుకు, తమ కర్తవ్యాలను సక్రమంగా నిర్వర్తించేందుకు వారికి తగిన జీతాలు యివ్వాలని బొంబాయి యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ అయిన శ్రీ పి. గజేంద్రగాడ్కర్ నే డిక్కడ చెప్పారు.

మహారాష్ట్ర పాత్రికేయుల యూనియన్ తృతీయ వార్షిక సమావేశానికి ఆయన నే డిక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

రష్యాలో అమెరికా గూఢచారి చర్యలు

'ఇజ్వెస్తియా' నిరసన

మాస్కో, మే 15

రష్యా సందర్శించడానికి వచ్చే విదేశ యాత్రికులను అమెరికా గూఢచారిశాఖవారు రహస్య సమాచార సేకరణలో తరిపీదు యిస్తున్నారని సోవియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా అమెరికాను ఆక్షేపిస్తూ తెలియజేసింది.

ఇలాంటి వారిని అమెరికా లోగడ ఎంతోమందిని పంపిందనీ, యిటీవల ఆ ప్రయత్నాల్ని ద్విగుణీకృతం చేయతలపెట్టిందనీ ఆ పత్రిక రాసింది.

అమెరికన్ గూఢచారిశాఖ, రష్యన్ భాషవేత్తలను కొందర్ని లోబరచుకోవడానికి ప్రయత్నిస్తున్నదనిఇజ్వెస్తియాపత్రికరాసింది.

ఆల్ ఇండియా రేడియో

న్యూఢిల్లీ, మే 14

కేంద్రమంత్రిత్వశాఖకు అనుబంధ సంస్థగా గాక స్వతంత్ర ప్రతిపత్తిగల కార్పొరేషన్‌గా, ఆల్‌ఇండియా రేడియో నిర్వహించబడాలని ప్రజాభిప్రాయ సేకరణ కమిటీ చైర్మన్ శ్రీ ఏ.కె. చాందా నేడిక్కడ అన్నారు.

ప్రసారానికి సంబంధించింది జాతీయ స్వభావం కలిగివుండాలని, జాతి ఆదర్శాలను, ఆకాంక్షలను వ్యక్తపరచాలని, రాజకీయ పక్షాల ఒత్తిళ్లకు లోనుగారాదని చెప్పాడు.

ధారదేశంలో ప్రసార భవిష్యత్తుకు సంబంధించిన రాజ్యాంగ పార్లమెంటరీ సంస్థ సమావేశంలో శ్రీ చాందా ప్రసంగించారు.

దీనికి రైల్వేశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అధ్యక్షత వహించారు.

సబ్సిడీ ధరలకు రేకుల సప్లయి

కె. యల్. రావు సూచన

హైదరాబాద్, మే 15

అగ్ని ప్రమాదాలకు గురయిన యింట్ల పునర్ నిర్మాణానికి యినుము, యాస్‌బెస్టాస్ రేకులను సబ్సిడీ ధరలకు సప్లయి చేయాలని కేంద్ర ఇరిగేషన్ మంత్రి కె. యల్. రావు నేడిక్కడ అన్నారు.

విజయవాడ అగ్నిప్రమాద స్థలాలకు సందర్శించి నేడిక్కడికు వచ్చిన శ్రీరావు పత్రికలవారితో మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించడానికి విజయవాడలో పరిస్థితులు చాలా అనుకూలంగా వున్నాయన్నారు.

ప్రస్తుతమున్న ఫైర్ సర్వీస్ నిబ్బంధి 1862 నాటి అవసరాల దృష్ట్యా ఏర్పాటు చేయబడిందని, ఆ నిబ్బంధిని, యంత్రాలను పెంచాలని సూచించారు.

'పంచాయతీరాజ్ పాలన మా పాలిట ఇలా పరిణమిస్తుందని మేమనుకోలేదు'

విద్యాపాలనను చట్టబద్ధమగు విద్యాబోర్డుల కివ్వాలని విద్యామంత్రికి శ్రీకాకుళంజిల్లా ఉపాధ్యాయ సంఘ విజ్ఞప్తి

శ్రీకాకుళం, మే 12

మొదట్లో విద్యాపాలనను సమితులకు జిల్లా పరిషత్‌లకు అప్పగించటానికి హర్షం తెలిపిన ఉపాధ్యాయ సంఘాలు, ఆచరణలో తమ అనుభవాన్ని గమనించుకొన్న తర్వాత, ఇక ఈ అంశాన్ని చట్టబద్ధమైన విద్యా బోర్డులకివ్వాలని కోరుచుంటున్నారని తెలుపుతూ, ఈ నిర్ణయానికి రావడంలో తమ అనుభవాన్ని అనేక ఉదాహరణలద్వారా నిరూపిస్తూ, శ్రీకాకుళం జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘంవారి రిటీవల విద్యామంత్రికొక విజ్ఞప్తి నిచ్చారు.

ఇటీవల విద్యామంత్రి (శ్రీ బలరాంరెడ్డి గారు శ్రీకాకుళంజిల్లాలో గారసమితి మహాసభకువచ్చినసందర్భంలో శ్రీకాకుళంజిల్లాప్రాథమికోపాధ్యాయ సంఘం తరపున జిల్లాసంఘ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు వి. రామలింగస్వామి, మాచ్చు దాలకృష్ణమ్మ, రాష్ట్ర, జిల్లా సంఘాల ఉపాధ్యక్షులు జి. నరసింహం, కె. సూర్యనారాయణ, పాతపట్నం సమితిలోని నరసంపదాశిత ఉపాధ్యాయుడు పి. జగన్నాథుల్లు ప్రతినిధివర్గంగా వెళ్ళి ఒక మెమొరాండంను అందజేశారు.

ఈ ఇంటర్వ్యూ శ్రీ హర్షం దేవస్థానంలో జరిగింది. ఈ చర్చలలో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జి. శ్రీరాములునాయుడు, జిల్లా విద్యాశాఖాధికారి, పరిషత్ డిప్యూటీ సెక్రటరీ కానమండలి ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ హర్షం చాయ్యలు, శ్రీ ఎ. తవిటయ్య (స్థానిక శాసనసభ్యులు), పాలకొండ, కోటబొమ్మాళి సమితుల అధ్యక్షులు, స్థానిక పంచాయతీ అధ్యక్షులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. సుమారు 300 మంది ఉపాధ్యాయులు చుట్టూ నిల్చొనడం చూస్తే అచోక రౌండ్ టేబిల్ సమావేశంవలె విద్యాగోష్ఠివలెకనిపించింది. శ్రీ హర్షాచార్యులు గారు మొదట విద్యామంత్రిగారి సంఘ ప్రతినిధివర్గంను పరిచయం చేశారు. మెమొరాండంలోని ప్రతి అంశంపైన ఒక్కొక్క దానిపై జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ మాచ్చు దాలకృష్ణమ్మగారు ఉదాహరణలతో సహా శ్రీ విద్యామంత్రికి వివరించారు.

మొత్తం వర్షాలు కర్వాత యిన్నిలోపాలు పంచాయతీరాజ్‌లో వున్నందున్నే విద్యాభివృద్ధి లేకుండుట, ఉపాధ్యాయుల బాధలకు గురియగుటజరుగుతున్నదినిఅందువలననేవిద్యను పరిషత్ సమితుల పాలనుండి వెంటనే వేరు చేయాలని తాము కార్యక్రమం తీసుకున్నామనీ దీనిని మంత్రి ఆమోదించి త్రైపాక్షిక విద్యాకమిటీలను విద్యను అప్పజెప్పాలని ఉపాధ్యాయి నాయకులు కోరేటప్పటికి చైర్మన్ సమిని అధ్యక్షులు కలుగ జేసుకొని తర్వాత మాత్రం సక్రమంగా జరుగుతుందని గ్యారంటీ ఏమని ప్రశ్నించారు. ఉపాధ్యాయుల అధికార్ల విద్యావంతులైన ప్రజాప్రతినిధులుగల విద్యాకమిటీలప్పుడు సత్వర విద్యాభివృద్ధి జరుగుతుందని తాను విశ్వాసమనీ ఉపాధ్యాయ నాయకులు జవాబునిచ్చారు.

మెమోరాండం

మెమోరాండంలో యిలా వుంది;

"మా జిల్లాలో సెకండరీ, ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యాయులు దాదాపు 10 వేల మంది పంచాయతీరాజ్ పాలనలో ఏ విధంగా సలిగిపోవుచున్నదీ దాని మూలంగా ఉపాధ్యాయులేగాక జిల్లాలో విద్యాభివృద్ధి రోజు రోజుకు ఎలా క్షీణించుచున్నదీ సానుభూతితో పరిశీలించి సత్వర దర్యాప్తు తీసుకొని విద్యాభివృద్ధికి దోహద మీయవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాం.

పంచాయతీ రాజ్‌కు పాఠశాలలు అప్పజెప్పిన దాన్ని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు హర్షించాయి. వికేంద్రీకరణ పాలన ద్వారా విద్యాభివృద్ధి చెందుటయే కాక, ఉపాధ్యాయుల సంక్షేమం మెరుగవుతుందని ఆశించినాము. కాని పరిషత్, సమితుల పాలనలో అవినీతి పక్షపాతము లంగడొండితనము వచ్చు పెరిగిపోయింది. వృత్తిభద్రతలు బొత్తిగా లేవు. అక్రమబదిలీలు, సర్వీసు నుండి తొలగించడం నిత్యకృత్యాలైనాయి. తమకు దాసోహమనని తమ స్వార్థమున కుపయోగపడని వారినందరిని సమితి మారుమూల ప్రాంతాలకు బదిలీచేస్తున్నారు. ఇంకాకపోతే కనీసం వాగ్దానం మేరకైనా తర్వాత చేయనవలెనన్నట్లు త్రోసిపుచ్చక మరల పాతపట్నం సమితిలో ముగ్గురిని నరసన్నపేటలో యిద్దరిని కోటబొమ్మాళి సమితిలో ఒకరిని సరండర్లను అంగీకరించవలసి వచ్చినదంటే చైర్మన్‌కు ఇష్టంలేకపోయినా క్రింది పత్రికలు ఎట్లా అంగీకరించకతప్పుటలేదో విదిత మగుచున్నది.

సరసన్నపేట, కోటబొమ్మాళి సమితుల సరండర్ల బాధితులను ఉపాధ్యాయులు హైకోర్టు ద్వారా న్యాయాన్ని పొందినారు. పోతే వాత పట్టుం సమితినుండి సరండరు చేయబడిన (1) శ్రీ డి. నిన్నయ్య, (2) బి. రామనాథం, (3) శ్రీ పి. జగన్నాథుల్లు సరండర్లు నిలిచి వుంచుమని పరిషత్ చైర్మన్ ఉత్తర్వులు జారీచేసినా, సరెండర్లు చెల్లనేరవని ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చినా, కలెక్టరు హామీ యిచ్చినా వారి సరెండర్లు కొనసాగించుట లేదు. సరికదా: అటువంటి పాఠశాలలో ఇద్దరు ప్రధానోపాధ్యాయులు, రెండు రికార్డులు నడుపవలసి వస్తున్నదనే విషయం గుర్తించాలి. పనసంవరం నిరోధనుగా వుండటానికి కృషి చేస్తే దాన్ల ధనదాహం, భేషజం తగ్గుతాయి. మానవ శరీరం అమూల్యం. దాని ఆరోగ్యం గుర్తించడం మన ప్రధాన కర్తవ్యం.

ఇంకోటి లేదనే విషయం గుర్తించాలి. పనసంవరం నిరోధనుగా వుండటానికి కృషి చేస్తే దాన్ల ధనదాహం, భేషజం తగ్గుతాయి. మానవ శరీరం అమూల్యం. దాని ఆరోగ్యం గుర్తించడం మన ప్రధాన కర్తవ్యం.

చున్నవంటే విద్యాభివృద్ధికివిమార్గదర్శకమా?

సర్వీసు రిజిష్టర్లు ప్రారంభించాలన్నా, సెలవు ఖాతాను కావాలన్నా, ఇన్క్రిమెంట్లు గ్రాంటు కావాలన్నా, అరియరు బిల్లులు కాంట్రాక్టు కావాలన్నా, కాంట్రాక్టయిన మొత్తాలు పుచ్చుకొనాలన్నా, పి. యఫ్. లోన్ దరఖాస్తులు పుచ్చుకోవాలన్నా, కాంట్రాక్టైన పి. యఫ్. లోన్ ముట్టుకోవాలన్నా, జీతపు చెక్కులు తీసుకోవాలన్నా, తీసుకున్న చెక్కులు నమోదుజిరీలో మార్చుకోవాలన్నా యిట్లా ప్రతి విషయంలో మామూళ్ళు పద్దతి పెచ్చు పెరిగి పోవుచున్నది. ఇక యే నెలా సకాలంలో ఉపాధ్యాయులు జీతం పొందలేకున్నారన్నది మామూలైనది."

తర్వాత సర్వీసు, రెగ్యులైజేషన్ మున్నగు వాటిని పేర్కొన్నారు.

ఇదేవంచాయతీ రాజ్యముఖ్యోద్దేశమైతేఅట్టి రాజ్యంనుండి చేయబడాలని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు.

1. అందువలన విద్యను పరిషత్, సమితుల పాలననుండి తొలగించి చట్టబద్ధమైన విద్యాబోర్డులద్వారా విద్యాపాలన జరపాలని కోరుచున్నాం. ఈ బోర్డులలో ఉపాధ్యాయ ప్రతినిధులు విద్యాశాఖాధికారులు అనధికార విద్యావేత్తలు సమాన సంఖ్యలో వుండునట్లు శాసనాన్ని తేకోరుతున్నాము.

2. వెంటనే కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన అదనపు నిధిని పొంది దానివలె ఆ పూరి మొత్తాన్ని ఉద్యోగస్తులకు అదనంగా వెంచాలని కోరుచున్నాం.

3. ఉన్నత న్యాయవాది అధ్యక్షతనువేయబడిన పేకమీషన్ రిపోర్టు పూర్తి అయేటట్లు చూచి ఆ రిపోర్టు జూన్ నాటికి ప్రభుత్వం ఆమోదమను పొంది, వెంటనే అమలుజేసి, ఉద్యోగస్తులు పేరివిజను, తదితర సౌకర్యాలను చేయవలసినదిగా కోరుచున్నాం.

4. ఈ సంవత్సరం కల్గిన వర్షాభావం వల్లను రాష్ట్ర వ్యాప్తంగా బాలా ప్రాంతాలలో మైసు దెబ్బతిన్నట్లే యీ జిల్లాలోకూడా దెబ్బతిన్నాయి. ఆహార ధాన్యాదులకు కట కట ఏర్పడింది. ధరలు అకాశాన్నంటుచున్నవి. బియ్యం ఐస్తారూ. 112/- లు అమ్ముడుపోవుచున్నవి. స్వల్పజీతాలున్న ఆధారపడిన ఉపాధ్యాయుల పరిస్థితి దుర్భరంగా తయారైంది. బొబ్బిలి, చీపురుపల్లి తాలూకాలు, ఏజన్సీ, కొత్తా ప్రాంతాలలో ఎంతధర పెట్టినా ఆహార ధాన్యాలు లభ్యం కావడంలేదు. విద్యుత్కర్మ నిర్వహణకు కూడా యీ పరిస్థితి అంతరాయంగా తయారైంది. జిల్లా, తాలూకా కేంద్రాలలో తప్ప కన్యూమర్సుస్టోర్సు ప్రభుత్వం నేటికీ తెరవలేదు. సమితి స్థాయిలో కూడా కన్యూమర్సుస్టోర్సు ఏర్పాటుచేసి ఆహార ధాన్యాలు సరఫరాకు పూనుకోవాలని ఇలాంటి స్టోర్సు ఏర్పాటు చేయుటలోగా స్పెషల్ పర్మిట్లు ద్వారా గ్రామాలలోని ఉపాధ్యాయులతో సహా అందరికి ఆహార ధాన్యాలను ఖచ్చితంగా అందించుటకు జిల్లా కలక్టరు వారిని ఆదేశించాలని కోరుచున్నాం.

5. సరండర్లు, బదిలీల విషయంలో ప్రభుత్వ ఉత్తర్వులు అమలు జరుగునట్లు నిర్దుష్టమైన, కఠినమైన ఉత్తర్వులను జారీ చేయాలి.

6, అన్ని గ్రేడులలోని ఉపాధ్యాయులకు సెలక్షన్ గ్రేడు వెంటనే అమలు జేయాలి.

7. ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు పొందుచున్న సౌకర్యములన్నీ మిగతా ఉపాధ్యాయులకు కూడా (60 సంలకు విరమణ వయస్సు గ్రేడునుబట్టి జీతము లివ్వుటలు) వర్తింపజేయాలి.

8. మున్సిపల్ మరియు పంచాయతీసంస్థల ఉద్యోగస్థులకు పెన్షన్‌స్కీము అమలు జరపాలను ప్రతిపాదనను త్వరితంగా అమలు జేయాలి.

9. బచ్చికంగా తప్ప రెండువందలకు లోపుపుచ్చు కుంటున్న ఉద్యోగులవద్ద ఎట్టి వందలను వసూలుచేయరాదను ఉత్తర్వులను జారీచేయాలి.

10. ఉపాధ్యాయులుగా చేరిన తర్వాత పోలీసు రహస్య నివేదికలు పెట్టి నందువలన శ్రీ ఆర్. చిన్నంనాయుడు (పార్వతీపురంసమితి) మందసా హైస్కూలులో ఒక టీచరు తమ సర్వీసు కోల్పోయారు. అందువల్ల దీని రద్దుచేసి ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రత చేపూర్చకోరుచున్నాము.

ఎస్. ఎస్. ఎల్. సి. వరకు ఉచిత విద్యా సౌకర్యము కలిగిస్తామన్న ప్రభుత్వ నిర్ణయం వెనుకడుగువేయరాదు.

ఏజన్సీ, కొత్తా ప్రాంతాలలో పాఠశాలల నిర్మించుటకు, ఉపాధ్యాయులు నివసించేందుకు గృహవసతి నిర్మించాలి. ఆ ప్రాంతాలవిద్యార్థులకు ప్రభుత్వమే హాస్టళ్ళు నిర్మించి, వెనుక బడిన ప్రాంతాల విద్యాభివృద్ధికి తోడ్పడ వలసినదిగా కోరుచున్నాము."

వీటితోపాటు మరికొన్ని పరిస్థానాలు సంబంధమైన డిమాండ్లను కూడా వారు పేర్కొన్నారు.

మాడభూషి లక్ష్మీనారాయణ ఆచార్య మృతి

భద్రాచలం, మే 11

రాజమండ్రి ఆర్ట్సు కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీ మాడభూషి లక్ష్మీనారాయణాచార్య తన 88 వ సంవత్సరంలో యీ నెల 8 వ తేదీన యిచ్చట మరణించారు. అయన నలుగురు కుమార్తెలు, కుమారుడు సంతానమై వున్నారు.

గాడివర్ల మంగమ్మ మృతి

రాజమండ్రి, మే 13

సుప్రసిద్ధ జాతీయోద్యమ నాయకులు స్వర్గీయ గాడివర్ల రామమూర్తిగారి భార్య శ్రీమతి గాడివర్ల మంగమ్మ (82 సం) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుచూ నిన్న ఉదయం దానవాయి పేటలోని స్వగృహంలో మరణించారు. ఆమె జాతీయోద్యమంలో ఎంతో కృషిచేశారు. వీరికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. (వి. వి.)

బియ్యం అమ్మకంలో రాజమండ్రి చిల్లర వర్తకుల తతంగం

మామూలుకంటే కొంచెం తెలుపుచేయి చికిలోకు 20 30 పై. పెచ్చుగా విక్రయం

రాజమండ్రి, మే 14

రాజమండ్రిలోని లింకు షాపు బియ్యం వర్తకులు కొందరు బియ్యం అమ్మడంలో చిత్రమైన వీరపీ బాదాలు పడ్డారు సవరులు విన్నారని వార్తలందుతున్నాయి. ఉదాహరణకు లింకుషాపుల్లో బియ్యం కంట్రోలు ధర 0.68 పైసలు. అంటే. 100 కిలోల బస్తా ధర రు. 68.00 లు.

ఈ బస్తా మిల్లరుదగ్గర రు. 64.00 లకంట్రోలు ధరకి పర్మిట్టుమీద లభిస్తుంది. కాని మిల్లరుదగ్గరే బస్తాకి ఒకరూపాయి అదనంగా ఇచ్చిమరింత బట్టువేయించితెచ్చి,నాలుగు కిలోల బియ్యం రూ 3.50, 4.00 వరకూ అమ్మకం సాగిస్తున్నారు. ఇటీవల కొద్ది రోజులు రాజమండ్రి సిబ్‌కలక్టరు శ్రీ వేణుగోపాల్‌కు బియ్యం సప్లయిచేసే అధికారాన్ని రద్దుపరచినపుడు కొందరు వర్తకులు తమ ఇండ్లదగ్గర 4 కిలోగ్రాముల లింకు షాపు బియ్యం రు. 4.50 వరకు అమ్మినట్లు తెలుస్తోంది.

కొందరు వర్తకులు లింకు షాపులలో ఎన్నిబియ్యం అమ్మి ఎంత ఖర్చు రాస్తున్నారో తెలియడంలేదని. మిగిల్చిన బియ్యాన్ని పెద్దరేట్లకు అమ్ముతున్నారని అనేకమంది అనుకుంటున్నారు.

ఈ అవినీతిని అరికట్టడానికి ఒక్కటే మార్గం. లోగడ కమ్యూనిస్టుపార్టీ యువజన సంఘాలు ఆందోళనచేసి. పీడ్జ పై చేసినట్లుగా ఒక్కొక్క లింకు షాపును ఇన్ని బియ్యమని కేటాయించి. ఆ షాపుకు ఇన్నికార్డులని వరస నెంబరు ప్రకారం నిర్ణయించాలి. ఆ కార్డు హోల్డరు ఆ షాపులోనే తెచ్చుకోవాలి. ఆకార్డు హోల్డరువానికి ఒకసారి. గాని. నాల్గు మూడు రోజులకు ఒకసారిగాని రోజుగాని బియ్యం తీసుకెళ్ళే వ్వేచ్ఛ వుండాలి. అలాటిపరిస్థితిలో లింకు షాపు వ్యాపారి అవినీతిని చాలాభాగంఅరికట్టడానికి వీలవుతుంది.

పై పద్ధతిలో బియ్యాన్ని పట్టణంలో పంపకంచేసే విధానాన్ని సబ్‌కలెక్టర్ శ్రీ వేణుగోపాల్ వెంటనే చేపట్టాలని పలువురు ప్రముఖులు, ప్రజలు తమ గాఢాభిప్రాయాన్ని వ్యక్తంచేస్తున్నారు. (వి. వి.)

విశాలాంధ్ర మహిళాభ్యుదయం

స్త్రీలు - ఆరోగ్య విజ్ఞానం

మా దూరపు బంధువొకాయన చాలా ఉన్నతోద్యోగి. మంచి మనిషి. యెంత మంచి మనిషయితే మాత్రం ఏం లాభం? ఈ మధ్య హటాత్తుగా, హృద్రోగంతో, కన్నుమూశాడు. మన పూర్వులలో ఈ జబ్బు ఇంత విశేషంగా లేదు. అంటు వ్యాధులవల్ల మరణాలు మనం తగించిన, రాకి వ్యాధుల విస్తృతత్వాన్ని అరికట్టలేకుండా వున్నాం. అయితే కారణం లేని కార్యం వుండదన్నట్లు మన ప్రజాపానికి వెనకాల ఓ కారణంవుండే వుంటుంది.

ఉద్రేకాలు మత్తు పదార్థ సేవనం, ఆహారంలో, బ్రహ్మచర్యంలో, నియమం పాటించక పోవడం - ఇవన్నీ నాడీమండలవ్యాధికి కారణాలు ఒక సారి రెండుసార్లకన్నా మూడోసారి "హార్టుఎటాక్" వచ్చే కన్నుమూయడం ఖాయమని డాక్టర్లు చెప్తారు. అయితే, పాములకాటులాంటి ఈ వ్యాధిని నిరోధించడానికి మార్గంలేదా అంటే వుంది. వ్యాధి వచ్చాక శరీరాన్ని జాగ్రత్తగా కాపాడుకొనడంకంటె,వ్యాధి రాకుండే శరీరాన్ని కాపాడుకొన్నట్లయితే రోగాలే రావ్వాయి సయమైనా ఆ తరువాత జబ్బు శరీరాన్ని గాజుకాయిస్తూ, వాటికోవలసినదే.

ఈ గుండెనొప్పి అనవారిలోకన్నా మగవారిలోనే హెచ్చు ని. గుండెనొప్పి వచ్చి ప్రాణం పోయిన మధ్యవయస్కులయిన అనవారు చాల తక్కువ అని డాక్టర్లంటారు. ఈ రోగం పురుషులలోనే హెచ్చు. అటీ. బాపీ. టీ, సిగరెట్లు, తాగుడు, ఇంకా చుర్వ్యవసన లున్నవారిలోనే ఈ వ్యాధి హెచ్చుగా వుంటుంది. అయితే ఆరోగ్యం వున్నవాళ్ళకు రోగం, బాధ తెలియ గనక అనారోగ్యం దాపురించాకే చాలామంది ఆరోగ్య విషయాలు తెల్సుకోవడం వాటిని అనుసరించడం జరుగుచుంది "ఎదురువేచిన, ఆహార పదార్థాలుహాక ఈ రోగానికి కారణం అవుతున్నాయి", ఓ సుప్రసిద్ధ వైద్యుడన్నాడు.

చాలామంది. దానం కింద, డబ్బు. ఇల్లు చాలాలు ఇంకా ఇతర వస్తువులు ఇస్తారు కాని తమ చెడు అలవాట్లని దానం చెయ్యరు. ఐతే ఒక సుప్రసిద్ధ ప్రకృతి వైద్యులు యెంతోమంది దగరనుంచి చెడుఅలవాట్లయిన చుట్ట, బీడీ, సిగరెట్, నల్లమందు, తాగుడు, జర్దామిరోన్నివ్యసనాలని దానంగ్రహించ పుచ్చుకొన్నారట. బతే ఆ విధానంగ్రహించ పుచ్చుకు ఆయిన స్వీకరించానుకోకండి. అంటే దాతలు తమ చెడు అలవాట్లని దానం పేరిట వదిలిపెట్టేశారన్నమాట. బాహ్యమైన ఈచెడు అలవాట్లే కాక మనలో అంతరంగికంగా వున్న చెడుఅలవాట్లతో బాధపడుతూనే వుంటాము. ప్రప్లోదుడు తండ్రితో లోకాలన్నీ జయించావు ఏం లాభం? నీ ఇంద్రియాలని, చిత్తాన్ని జయించినవాడు నీవు పరోధి లేడంటాడు. ప్రశాంతమైన మనస్సు ఆరోగ్యానికి ముఖ్యం. మానసిక శారీరకారోగ్యాలు రెండూ ఒకదాని మీదొకటి ఆధారపడి వుంటాయి. మనం ప్రతి చిన్న విషయానికి గోరంతలు కొండంగా చేసుకు బాధపడడం. తరచు చిన్న విషయాలకు కూడా ఉద్రేకం తెచ్చుకోవడం ఈ రకం వ్యాధులకి మూలకారణాలు సంతోషంగా యెవరూ పుండేవారి దరికి రోగాలు చేరవలేవు.

ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు

ముఖ్యంగా హృద్రోగంతోబాధపడిన ప్రత్యేక లక్షణా లలవడుకోవాలి. విశ్రాంతి శారీరకంగా మానసికంగా ముఖ్యమైనవి. అనలు ప్రతీవాడు తమ దేహ ఆరోగ్యవిధ్యానికి తమ కుటుంబావిధ్యానికి రోజువారీ. తీవ్ర రోగాలు తెచ్చుకున్నందువల్ల యెంతో ధనం వ్యయం అయి సంసారాలు చితికిపోవడం - ఇంతాచేసి. రోగి దక్కకపోతే. ఆ కుటుంబం దిక్కులేనిదవడం తరుచు మాస్తూనే వున్నాంకదా! వివాహం అయి పిల్లల్ని కనడంతోటే మన బాధ్యతతీరిపోదు. దార్యాభర్తలు తమ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకుంటూ చివరకంటా సంసార నౌకని సక్రమంగా నడిపించాలి.

డబ్బు, వున్నతోద్యోగాలువున్న చాలామంది. దుర్వ్యసనాలపాలవుతారు. రోజుకి ఏభయి సిగరెట్లు, ఇరవయి కప్పుల కాఫీ తాగే వారికి కాన్సర్‌గానీ. గుండెజబ్బుగానీ, రాకేంఅవుతాయి. అలాగే తాగుడు అలవాటయినవారు యెంత తెలిసినవారయినా వారికి తగినంత పరిజ్ఞానంలేదనే చెప్పాలి. స్త్రీలకి మరీ తక్కువ ఈ

రేడియో

బుధవారం — మే 18
శక 1888 ★ వైశాఖ 27

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 అం. వా; 6.45 సూక్తి ముక్తావళి; 6.50 వాద్య సంగీతం; 7.00 తె. వా; 7.15 హై. బులె; 7.45 హిందీపాఠం; 8.00 అం. వా; 8.15 హిం. వా; 8.30 హై. బులె; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు - 1.00 మహిళాసమాజం: హై. రిలే; 1.30 అం. వా. 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం - వద్యపఠనం; 6.00 అం.వా; 6.05 వాద్యబృందం; 6.15 ప్రాం. వా;6.25ప్రస్తుతాంశం; 6.30వ్యవసాయిక విషయాలు; 7.00 తె; వా; 7.15 దీక్ష: హై. రిలే; 7.25 ముఖ్య ప్రకటనలు; 7.30 మెకంజీ లోకల్ రికార్డులు - ఆంధ్ర చరిత్ర ప్రసంగం; 7.45 లలితసంగీతం; 8.00 నాటిక మ. రిలే; 8.30 చిత్ర తరంగిణి; 8.55 ప్రస్తుతాంశం; 9.00 అం. వా; 9.15 విద్యుద్భక్తి పొదుపు ఢీ. రిలే; 9.45 అమృత వర్షిణి; 10.30 అం.వా; 10.35 వాతావరణ సూచన- జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 అం. వా; 6.45 సూక్తి ముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె.వా; 7.15 బి.చెల్లాయి: వీణ; 7.45 వనజా అరావముదన్ : వయొలిన్; 8.00 అం. వా. 8.15 హిం. వా; 8.30 వనజా అరావముదన్ : వయొలిన్; 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు - వి. రిలే; 1.00 వి. రిలే; 1.30 అం. వా; 1.40 చిత్రసీమ; 1.50 తె. వా; 2.00 సుగమ సంగీత్; 2.10 ఉ.వా; 2.20 జన్నదపాటలు; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం; 5.50 వద్యపఠనం; 6.00 అం. వా. 6.05 ప్రాం. వా - ఉర్దూ; (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6.15 ప్రాం.వా; 6.25 ప్రస్తుతాంశం; 6.30 వ్యవసాయిక విషయాలు వి.రి; 7.00 తె.వా; 7.15 దీక్ష; 7.25 ముఖ్య ప్రకటనలు; 7.30 చిత్రసీమ; 7.45 కాలచక్రం : జరుగుతున్న సంఘటనలు; ప్రసంగం; 7.55 విరామ సంగీతం; 8.00 నాటిక వి. రిలే; 8.30 సుగమ సంగీత్; 8.55 ప్రస్తుతాంశం; 9.00 అం. వా; 9.15 ఉ. వా; 9.30 ఢి. రిలే; 9.45 వనజా అరావముదన్ ; వీణ; 10.00 నవ నవన్; 10.30 అం. వా; 10.35వాతావరణ సూచన- జన గణ మన-సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై.)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.30 నుండి రా॥ 9.30 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం:. 6.00 హై.ఎ.వలె; 7.45సమాప్తి

49.02 మీ (6120 కిలోసై)

8.00 హై. ఎ. వలె; 9.00 ప్రసార సమాప్తి

42.02 మీ. (7140 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 12.30 హై.ఎ.వలె; 2.10 గానసుధ; 2.20 హై. ఎ. వలె;2.30 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5.30 హై. ఎ. వలె; 7.00 తె. వా; 7.15 హై. ఎ. వలె;9.15 విద్యుద్భక్తి పొదుపు; 9.30 హై. ఎ. వలె; 10.30 హై. ఎ. వలె; 10.35 వాతావరణ సూచన - జన గణ మన-ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం; 7.00 తె.వా;(193.5 మీటర్లపైగూడా) 7.15 సంగీతమంజరి: 7.30 మ. ఎ వలె 8.00 అం.వా; 8.15 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలోపై)

మధ్యాహ్నము: 11.55 ప్రాంతీయ వెయిదిగళ్; 1.00 పాశ్చాత్య సంగీతం; 1.30 అం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి [5.30 నుండి 6.30 వరకు 60.98 మీ.గూడా]

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం; 6.00 అం. వా; 6.05 ప్రాంతీయవెయిదిగళ్; (193.5 మీటర్లపై గూడా) 6.20 వాతావరణ సూచన- స్థానికప్రకటనలు; 6.40 వయొలిన్ 7.00 తె. వా; 7.15 చిత్రగానం; 7.30 గీత మాలిక; 8.00 లోకమాన్యకము నాటిక; 8.30 వాద్యగోష్ఠి; 8.55 ప్రస్తుతాంశం; 9.00 అం. వా; 9.15 విద్యుద్భక్తి పొదుపు; 9.30 ఢి. రిలే; 9.45 మ. ఎ. వలె; 10.30 అం. వా; 10.35 వాతావరణ సూచన- జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసురాష్ట్ర చదరంగం సంఘం ఇటీవల నిర్వహించిన ఆంతీయచదరంగం ఛాంపియన్‌షిప్ పోటీలలో శ్రీ కె. జె. పారెల్ (మహారాష్ట్రి) కు బ్రిలియన్సీ ప్రైజు వచ్చింది.

కాళహస్తి తాలూకాలో

కమ్యూనిస్టు నాయకత్వంపై మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నిరాధారమైన ఆరోపణలు

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వెదుళ్ళపల్లి శంకరయ్య ప్రకటన

కాళహస్తి, మే 13

చిత్తూరుజిల్లా కాళహస్తి తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు వ్యవసాయ కూలీలకు ద్రోహం చేసినట్లు, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ బత్తి రెడ్డి, తాలూకా మార్క్సిస్టుపార్టీ కార్యదర్శి, శ్రీ వెంకట సుబ్బయ్య, జిల్లా మార్క్సిస్టు పార్టీ తాత్కాలిక కార్యదర్శి శ్రీ మహాదేవన్ గార్ల పేర్లతో 20-4-66వ తేది 'జనశక్తి'లో ఒక ప్రకటన వచ్చింది. ఆ ప్రకటన అంతా అద్భుత కల్పనలతో, అబద్ధాలతో కూడుకొని వుందని ఖండిస్తూ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వెదుళ్ళపల్లి శంకరయ్యగారొక ప్రకటనచేశారు.

ఆ ప్రకటనలో యింకా యిలావుంది:

"చిత్తూరు జిల్లాలో కమ్యూనిస్టుపార్టీని చీల్చి రెండు పార్టీలుగాచేసిన పిదప యీ రెండు సంవత్సరాలలో కూడా ఒకరిపైన, మరొకరు దుష్ప్రచారం చేసుకొని అనవసరంగా రచ్చకెక్కిన ఘటన యేదీ లేదు. కానీ యీమధ్య కాళహస్తి తాలూకానుండి కొంతమంది మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ మిత్రులు 20-4-66 వ తారీఖు 'జనశక్తి'లో లేనిపోని ఘటనలను పేర్కొని ప్రకటన చేయడం చాల విచారకరం"

దేశం మొత్తంమీద ఉభయకమ్యూనిస్టు పార్టీలు ఐక్యకార్యాచరణకు పూనుకొనవలెనని, దేశంలో బలమైన ప్రతిపక్ష నిర్మాణం జరుగవలెనని, కమ్యూనిస్టుపార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు కోరే కోరిక బలవత్తరమగు సమయంలో యీ ప్రకటన రావడం చాలా శోచనీయం.

వాస్తవానికి కేరళ, బెంగాల్, బీహార్, గుజరాత్ తదితర ప్రదేశాలలో, ఆ విధంగా పుర్యమం ముందుకుపోతున్నది. ఆంధ్రలో కూడా శ్రీ పోతరాజు, శ్రీ బాలాజీదాస్ లాంటి మార్క్సిస్టు కమ్యూనిస్టులు ఐక్యంగా కలిసి పనిచేయాలని కృషిచేయుచున్నట్లు దినపత్రికల వార్తలద్వారా తెలియుచున్నది. ఈ పరిస్థితులలో కాళహస్తి మిత్రుల ప్రవర్తన కేవలం పనిపిల్లలవర్తగా భావించవలసివస్తున్నది.

కాళహస్తి తాలూకాలో మా పార్టీ ముఖ్యులు శ్రీ కోదండరామిరెడ్డి. శ్రీ రమణారెడ్డి, శ్రీ రాజారెడ్డి బంజరు భూములను అన్యాయముగా సంపాదించవలెనని ప్రయత్నించి, విఫలులైనట్లు వ్రాయడం కల్పితం తప్ప మరేమీ కాదు. ఏ వ్యవసాయ కార్మికుడైనా ఆక్రమించి సాగుచేసుకుంటున్న పొలమునుగాని, లేదా అనాదిగా పడావుగా పడివున్న బంజరుగాని 11 ఎనెక్షన్ క్రింద పట్టా పొందుదుకు అర్జీపై ముగ్గురు పెట్టినట్లు 'జనశక్తి'లో ప్రకటించిన మిత్రులు నిరూపించగలిగినవారిపై తగువర్య తీసుకొనుటకు కమ్యూనిస్టుపార్టీ వెనకాడదు. నిందలు వేయడమే లక్ష్యంగా పెట్టుకొని, అద్భుత కల్పనలతో కాలం వెళ్ళబుచ్చదలచితే అది రాజకీయ దివాళా కోరుతనాన్ని ప్రదర్శించుతుంది తప్ప అన్యం కాదు.

చిత్తూరు జిల్లా అసిస్టెంట్ సెటిల్మెంట్ ఆఫీసరు శ్రీ సూర్యారావు దగ్గర లీజుపట్టాలైతేనేమి 11 ఎ సెక్షన్ క్రింద పట్టాలైతేనేమి తీసుకున్న వ్యక్తులు ఈనాటివరకూ కాళహస్తి తాలూకామార్క్సిస్టుపార్టీలోవున్న విషయం ప్రజలకు తెలియక పోలేదు.

ఇంకా వివరాలతో యీ విషయాన్ని తెలియజేయగలం. కాని ప్రజా సంఘాల నిర్మాణంలో యీ చర్య ప్రతిబంధకంగా వుంటుందని, యిన్నాళ్ళుగాని, యిప్పుడుగాని, మిగతా విషయాలు బహిర్గతం చేయుటకు వెనకాడుతున్నాము. వాస్తవానికి 'జనశక్తి' ప్రకటన పరిశీలిస్తే గొంగట్లో అన్నం తింటూ వెంట్రుకలు లెక్కపెట్టినట్లుంది.

అమ్మపాలెం యానాదులకు వ్యతిరేకంగా ఆ గ్రామ భూస్వామి కందాటి వెంకటరెడ్డి అనే జర్రారెడ్డికి సెటిల్మెంట్ కోర్టుల్లో నిన్నగాక మొన్న ఒకటికిరెండు బహిరంగసభలలో కాళహస్తి పట్టణంలో గంభీరోపన్యాసాలు చేసిన జిల్లా మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీముఖ్యులు తిరుపతిలో తమదు శ్రీ వెంకటస్వామి వకాల్తా పుచ్చుకొని పనిచేసి-యానాదులుపెట్టిన 20 వేల రూపాయల మేరుశనగ దీర్చుకోయేందుకు కోర్టుద్వారా అన్నివసులు చేసి పెట్టిన విషయాన్ని దాచిపెట్టేందుకు పూనై యీ దాడి ప్రారంభించడం - దాచితే దాగని సత్యమని మనవి చేసుకుంటున్నాము. గాజుకొంపల్లో బ్రతుకుతూ ఇతరుల ఇళ్ళపై రాళ్ళు విసరడం తప్పే - ఇదే కాబోలు.

అదే కేసులో మా పార్టీ ముఖ్యులు కాళహస్తిలో లాయరు శ్రీ వి. ధర్మారావుగారు యానాదులకు అనుకూలంగా ఉచితంగా కేసు నడిపించే విషయం ప్రజలందరికీ తెలిసినదే: కుక్కం బాకం గ్రామ వ్యవసాయ కూలీలు 300 ఎకరములు బంజరును అనాదిగా సాగుచేసుకుంటున్నారు. ఆ పొలమంతా తమదని-అసిస్టెంట్ సెటిల్మెంట్ ఆఫీసరు శ్రీ సూర్యారావుకు ప్రధాన ద్రోకరుగా పనిచేసిన శ్రీ అరణి రమణారెడ్డి అతని సోదరులు, ఇదే శ్రీ సూర్యారావు వద్ద కేసు పెడితే మా పార్టీ ముఖ్యులు శ్రీ కోదండరామిరెడ్డి వ్యవసాయకూలీలకు అనుకూలంగా వ్యయప్రయాసల కోర్చి కేసు నడిపించారు. కాని మార్క్సిస్టుపార్టీ ముఖ్యులు, లాయరు శ్రీ వెంకటస్వామిగారు శ్రీ అరణి రమణారెడ్డి అతని సోదరులకు అనుకూలంగా వకాల్తా పుచ్చుకొని కేసు నడిపించారు. ఏది వ్యవసాయకూలీకి ద్రోహం? శ్రీరమణారెడ్డి అతని సోదరులకు వ్యతిరేకంగా వ్యవసాయ కార్మిక వర్గాన్ని కూడగట్టి. గట్టి పోరాటం జరిపిన శ్రీ కోదండరామిరెడ్డి వ్యవసాయకూలీ విద్రోహియా? లేక శ్రీ రమణారెడ్డి తరపున వకాల్తాపుచ్చుకొని కోర్టుల్లో వాదించిన జిల్లా మార్క్సిస్టుపార్టీ ముఖ్యులు విద్రోహులా?

తనను వ్యతిరేకంగా వ్యవసాయ కార్మిక వర్గాన్ని కూడగట్టి పోరాటానికి శ్రీ కోదండరామిరెడ్డి తరపున్నాడనే దుర్గలో అతన్ని ఎలాగయినా అప్రతిష్ఠపాలు గావించాలనే, దురుద్దేశంతో తనకు వాస్తవంగా తెందాల్సిన పొలముకొరకు శ్రీ కోదండరామిరెడ్డి ఎప్పుడో అర్జీపెట్టివుంటే. ఆ అర్జీని శ్రీ సూర్యారావుపద్దనుండి శ్రీ రమణారెడ్డి తీసుకువచ్చి 'డ్లాక్ మెయిల్' కార్యక్రమం తీసుకుంటూవుంటే అందులో యీ అవర మార్క్సిస్టుబాబూ పాలుపంచుకోవడం రాజకీయ అంధత్వంతప్ప అన్యదాకాదు.

కుక్కందాకం ప్రాంతంవెళ్లి, వ్యవసాయ కార్మికవర్గాన్ని కదిలిసే - తమరు అందగా సెటిల్మెంట్ కోర్టులో కేసులు నడిపేందుకు సహకరించిన శ్రీ కోదండ రామిరెడ్డిని విద్రోహి అంటారా? లేక కాళహస్తి పట్టణంలోగా భూస్వాములను, వ్యతిరేకంగా గంభీరోపన్యాసాలుగావించి భూస్వాములకు, అందగా సెటిల్మెంట్ కోర్టుల్లో వకాల్తా వేసిన జిల్లా మార్క్సిస్టుపార్టీ ముఖ్యులైన లాయరు శ్రీ వెంకటస్వామిగారిని విద్రోహి అంటారా? బహిర్గతం అవుతుంది"

కాళహస్తి తాలూకాలో, వ్యవసాయ కూలీ వుద్యమాన్ని 1958 నుండి 1963 వరకు కమ్యూనిస్టు పార్టీ ఐక్యంగా వున్నప్పుడు అందరం కలిసి నిర్మించినాము. ఆ సమయంలో దాదాపు 50 గ్రామాలలో 2000 ఎకరాల భూమి కనీసం చేయి నుండి వ్యవసాయ కూలీలు, పేద రైతులు దండెత్తి కృషి చేసినాము. ఈ నాటి 'జనశక్తి' ప్రకటన కర్తలు నిందించిన శ్రీ రాజారెడ్డి లాంటి వారు ఆ ప్రయత్నంలో ముందుండి వుద్యమాన్ని నడిపినారు.

కాని యీనాడు మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ మిత్రులు తామే వ్యవసాయకూలీల ప్రేయోభిలాషులైనట్లు తాలూకా కమ్యూనిస్టు పార్టీ ముఖ్యులు ద్రోహం చేసినారని ప్రకటన లిచ్చుకోవడం. పరనింద, ఆత్మస్తుతి - తప్ప మరేమీ కాదు.

ఈవైఖరి కాళహస్తి తాలూకాలోబలమైన వ్యవసాయ కూలీసంఘాన్ని రైతుసంఘాన్ని తదితరప్రజా సంఘాలను ఐక్యంగా నిర్మించుటకురోడ్డవడం. పైగా వాటిలోచీలికలుతెచ్చుటకు నాందీప్రస్తావన మాత్రమే. ఈ ప్రకటనలోకొన్ని వాస్తవాంశములను యీస్థితిలో పేర్కొన తగనివైనా మావైదాడి చేసినవారి లక్ష్యం తెలుపుటకుమాత్రమే పేర్కొన్నాము. కడుపుమండుచుంటే కాళ్లపైన బడుతుంది. ఇప్పటికైనా మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ మిత్రులు యీ వైఖరిని మానుకోవాలని తాలూకా కమ్యూనిస్టుపార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాము."

దివితాలూకాలో హరిజనవాడలకు ధనం మంజూరు

చల్లపల్లి, మే 14

కృష్ణాజిల్లా దివి తాలూకాలోని యీ క్రింది గ్రామాల హరిజనవాడలకు షెడ్యూల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు ద్వారా, జిల్లా పరిషత్‌లోని 5 వ స్థాయి సంఘంలో అడ్మినిస్ట్రేషన్ శాంక్షనుఅయినది. తదుపరి కార్యక్రమమునకు అయా గ్రామములు కృషి చేయవలసినదిగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ కారుమూరు దేవసుందరరావు కోరుచున్నారు.

(1) రాముడుపాలెం, (2) పోరిటిగడ్డ, (3) వీరమానేనిపాలెం, (4) తెలుగురాపు పాలెం, (5) మిట్ల మూలపల్లి (రాజ), (6) దక్షాపురం, (7) గూడపాలు, (8) చినకాస్పేపల్లి, (9) చాట్రగడ్డగూడెం (పంటసాలపాలెం), (10) బోడగుంట, (11) పెద బ్రోలు, (11) నాయుడుపేట (కోటూరు).

పెడసనగల్లులో పశు సంవర్ధకశాఖ ఉపకేంద్రం

విజయవాడ, మే 13

నిన్న పెడసనగల్లులో పశుసంవర్ధక శాఖ ఉపకేంద్రానికి విజయవాడ పశుసంవర్ధక కేంద్ర డిప్యూటీ డైరెక్టరు డా॥ డి. సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి బూరా ఆయనే అధ్యక్షత వహించారు. చుట్టుప్రక్కల గ్రామాలనుండి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు రైతులు ఉత్సవంలోపాల్గొన్నారు.

ఆ కేంద్రానికి పెడసనగల్లు పంచాయతీ స్థలం యిచ్చింది. శ్రీ యస్. వి. యస్. చౌదరి ఆ స్థలంలో సుమారు రు. 15 వేలు ఖర్చుపెట్టి భవనం నిర్మించి, పశు సంవర్ధక కేంద్రానికి యిచ్చారు.

ఇండియన్ రూరల్ లేబరు యూనియన్ మహాసభ

హనుమాన్‌జంక్షన్, మే 11

గ్రామీణ వ్యవసాయ కూలీలను చేరి వృత్తులవారిని యితర కష్టజీవులను సంఘటితపరచి ఆర్థిక సాంఘిక విద్యాభివృద్ధికి కృషి సల్పి వీరికి రాష్ట్రాంగదట్టడంలో కలిగించియున్న ప్రత్యేక హక్కులను, పనలను పరిక్షించుటదుగాను యీ నెల 17 వ తేదీ మంగళవారం సా॥ 4 గంటలకు స్థానిక సత్రం ఆవరణలో యిండియన్ రూరల్ లేబరు యూనియన్ (పశ్చిమ కృష్ణా) జిల్లా కార్యకర్తల సభ యేర్పాటు చేయబడినదని పశ్చిమ కృష్ణాజిల్లా యిండియన్ రూరల్ లేబరు యూనియన్ కన్వీనరు శ్రీ ప్రత్తిపాటి అధినారాయణ కోరుచున్నారు. (ఎ. వి.)

పల్లెలలో బియ్యం కొరత

మురమండ, మే 12

రాజమండ్రి తాలూకాలోని పల్లెటి గ్రామములలో బియ్యం కొరతగా యున్నది. ప్రభుత్వంవారు పల్లెటి గ్రామాలలోవున్న పర్తపంట బియ్యం లైసెన్సులు యిచ్చారు. గాని వారికి వర్కిట్లు లేక మిల్లువారు బియ్యం సప్లయి చేయుటలేదు. పల్లెటి గ్రామములో వున్న చేనేతపారిశ్రామికులుకూలీలు వగైరాలు బియ్యం బ్లాక్ మార్కెట్టులో కొనుగోలు చేసుకొనలసిన స్థితి ఏర్పడినది. ప్రభుత్వం వారు వెంటనే పల్లెటి గ్రామములలో వున్న లైసెన్సుదారులకు బియ్యం సప్లయి చేయించు లాగున ఏర్పాట్లు చేయవలసి వుంది.

సత్యవేడు సమితి ఉపాధ్యాయ సంఘ వార్షికోత్సవసభ

సత్యవేడు, మే 14

చిత్తూరుజిల్లా సత్యవేడు సమితి, మరియు ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయ సంఘ వార్షికోత్సవం ఇటీవల సత్యవేడులో జరిగినది. వార్షికోత్సవమునకు సమితి అధ్యక్షులు శ్రీ కె. ఎం. చంద్రశేఖరరెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఉదయం సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఎన్. చెంగల్రాయరెడ్డిగారు పతాకావిష్కరణము గావించారు.

తదుపరి మొదటి సమావేశం సత్యవేడు పంచాయతీ సర్పంచ్ శ్రీ పి. దుష్యంత రాజుగారి అధ్యక్షతన జరిగినది. చిత్తూరు జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీ వి. వి. కృష్ణారెడ్డిగారు, ఉపాధ్యాయులు బాధ్యతలు, కర్తవ్యములు గూర్చి ఉన్నత్యపించారు. జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ ఎ. దేవపిళ్ళ తాలూకా ఎస్. జి. వోం కార్యదర్శి శ్రీ కె. దాల కృష్ణయ్యగార్లు ఉపన్యసించారు.

రెండవ సమావేశమునకు సమితి అధ్యక్షులు శ్రీ కె. యం. చంద్రశేఖరరెడ్డి మూడవ సమావేశం సత్యవేడుహయ్యర్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సి.జి.సుబ్రహ్మణ్యంగారు అధ్యక్షతవహించారు. రిటైరైన అయిన సమితి ఉపాధ్యాయులకు బహుమతులు నిచ్చి సత్కరించారు. ఉపాధ్యాయ సంఘ కేంద్రముల కార్యదర్శులు వారి వారి కేంద్ర వార్షిక నివేదికలను సమర్పించారు. చాలమంది సమితి అధికారులు మాట్లాడారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టరు సమితి వార్షిక నివేదికను సమర్పించారు. రాత్రి సంస్కృతి ప్రదర్శనలు జరిగాయి.

బోట్‌యార్డ్ కార్మికులకు కనీసవేతనం, కరువుభత్యం

యివ్వనిచో జూన్ 15 నుండి సమ్మెకు బోట్‌యార్డ్ కార్మిక సంఘ నిశ్చయం

కాకినాడ, మే 13

బోట్‌యార్డు కార్మికులకు కనీసవేతనాలు, కరువుభత్యం నిర్ణయించాలనీ, ప్రస్తుతం ఇస్తూన్న వేతనాలలో 25 శాతం పెంచాలనీ, తమకోర్కెలను ఒకనెల లోపున అమలుజరపకపోతే,జూన్ 15 నుండి సమ్మె చేయుటకు యీ నెల 10 వ తేదీన జరిగిన ఆంధ్రప్రదేశ్ బోట్‌యార్డ్ కార్మికసంఘ సర్వసభ్య సమావేశం నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ బోట్‌యార్డు కార్మిక సంఘ సర్వసభ్య సమావేశం రా॥ హుస్సేన్ అధ్యక్షతను యీనెల 10 వ తేదీన కాకినాడలో జరిగింది.

ఆంధ్రరాష్ట్రంలో ఇంజనుబోట్లుతయారు చేసే పరిశ్రమ కాకినాడలో ఒకటే ఉన్నదని, ఇచ్చట తయారుచేసే బోట్లు ఫిషరీ డిపార్టుమెంటుకు, ట్రయినింగు విద్యార్థులకు యివ్వబడుచున్నదనీ, దంగాలాఖాతంలో యీ ఇంజనుబోట్ల వల్ల లోతుసముద్రంలోకి వెళ్ళి వేటాడుచున్నారని, అందువలన పెద్దరకపు చేపలు, రొయ్యలు, సొరలు వేటాడుచున్నారనీ, దానివలన మత్స్య పారిశ్రామికులకు బ్రహ్మాండమైన లాభం వచ్చుచున్నదనీ, ఆహారసమస్య పరిష్కరించుటకు మత్స్య పరిశ్రమ యెంతగానో తోడ్పడుచున్నదనీ డా॥ హుసేన్ చెప్పారు.

ఈ పరిశ్రమకు జీవనాధారమైన బోట్‌యార్డు కార్మికులకు ప్రస్తుత ధరలకు అనుగుణంగా కూలీ రేటు పెరగకపోవడం విచారకరమనీ, సూపరింటెండెంటుకు కార్మికుల కోర్కెలను యెన్ని సార్లు తెలియజేసినప్పటికీ, పర్య తీసుకొనకపోవడంవలన, గత్యంతరం లేక ఒకనెలలోపున కార్మికులకోర్కెలుతీర్చని యెడల, జూన్ 15వ తేదీ నుండి సమ్మె చేయుటకు సర్వసభ్యసమావేశంలో నిర్ణయించవలసివచ్చునదని చెప్పారు. న్యాయమైన తమ కోర్కెలను రాజకీయాలతో నిమిత్తం లేకుండా అన్ని సంఘాలు ట్రేడ్ యూనియన్లు బలపర్చవలసినదిగా విజ్ఞప్తి చేశారు, బోట్ బిల్డింగ్ యార్డు సూపరింటెండెంటుకు సమ్మె నోటీసు యివ్వడమైనది.

బోట్‌యార్డు కార్మిక సంఘం యీ క్రింది కోర్కెలు కోరుతున్నది:

(1) బోట్‌యార్డు కార్మికులకు తరగతి వారీగా కనీస వేతన స్కేలు, అధికధరల అలవెన్సు నిర్ణయించాలి.

2. ఆటమాసాలు సర్వీసుగల ప్రతి కార్మికుని పెర్మనెంటు చేసి, పింఛను, గ్రాట్యూటీ, ప్రావిడెంటు ఫండు వగైరా సౌకర్యాలు కలుగచెయ్యాలి.

3. ప్రస్తుతం యిస్తున్న వేతనాలలో 25 శాతం పెంచాలి.

4. 1961 నుండి బోనసు యివ్వాలి.

రామపరప్పాడు అప్పర్ ప్రైమరీ పాఠశాల ప్రథమ వార్షికోత్సవం

రామవరప్పాడు, మే 10

విజయవాడ సమీపంలోని రామవరప్పాడు అప్పర్ ప్రైమరీ పాఠశాల ప్రథమ వార్షికోత్సవం యీ నెల 8 వ తేదీన జరిగినది. శ్రీ బోట్ల నరసింహారావు (సర్పంచ్, రామవరప్పాడు)గారు జెండా ప్రతిష్ఠావన చేశారు. సాయంత్రం సభకు కంకిపాడు సమితి అధ్యక్షులు శ్రీ పల్లూరు పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. వి. కృష్ణారావు పాఠశాల వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీ యస్. సుబ్బసింగ్ (ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్), శ్రీ ఎ. గఫూర్ (విద్యా విస్తరణాధికారి, కంకిపాడు) ఉపన్యసించారు. తదుపరి ఆటల పోటీలలో గెలుపొందినవారికి శ్రీ అడ్డేపల్లి నరసరాజు (ఉపసర్పంచ్, రామవరప్పాడు) బహుమతి ప్రదానం చేశారు. అనంతరం పాఠశాల బాల బాలికచే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శింపబడినవి. శ్రీ పుష్యూరు వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

పెదముప్పారం వ్యవసాయ కార్మికుల విడుదల

మానుకోట, మే 15

వరంగల్‌జిల్లా, మహబూబాబాద్ తాలూకా పెదముప్పారంగ్రామ వ్యవసాయ కార్మికులు మొక్కుబడి జీతాలకొరకు సమ్మె చేస్తున్న సందర్భంలో పోలీసువారు వ్యవసాయ కార్మికులను దండించుపుకై దాడిచేసి, కేసులు నృష్టించి 12 మందిని అరెస్టుచేసి వుంచారు. మానుకోట మున్సిఫ్ మేజిస్ట్రేటు 10 వ తేదీన అయిదుగురిని, 12 వ తేదీన మేడుగురిని డామీనుపై విడుదలచేశారు. పెదముప్పారం వ్యవసాయ కార్మికులపై ఇప్పటికీ పోలీసు హింసాకాండ యింకా జరుగుతున్నది. పోలీసు క్యాంపు వెంటనే యెత్తివేయాలని యిక్కడి ప్రజలు కోరుతున్నారు.

వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కృషి

సోంపేట, మే 14

శ్రీకాకుళం జిల్లా, సోంపేట తాలూకా చేనేత పారిశ్రామికుల సంఘం మే 4 వ తేదీన సోంపేటలో సమావేశమైంది.

"18సంవత్సరముల దేశ"స్వాతంత్ర్యం" అనంతరం మిక్కిలి దుర్భర పరిస్థితులకు గురియగు చేనేత పరిశ్రమను అభివృద్ధి పరచుటకు ప్రభుత్వం యిప్పటివరకు చర్యతీసుకొనక పోవడం, దాని దివాళాకోరు విధానాన్ని ఋజువుపరచుచున్నది. లక్షలాది చేనేత పారిశ్రామికులు నివసించు ఆంధ్రరాష్ట్రమందు ప్రభుత్వం చేనేత పారిశ్రామికులకు ఎట్టి జీవనోపాధిచూపించక పోవడం ప్రభుత్వ నైతిక పతనానికి చిహ్నంగా భావించవచ్చు. ఇప్పటి అధిక ధరల మూలంగా అనేక మంది చేనేత కార్మికులు ఆకలి పంటలకు గురియై మిక్కిలి దుర్భర జీవనాన్ని అనుభవించుచు యితర రాష్ట్రములకు వలస పోవుచున్నారు. ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యాపరిష్కారానికి తక్షణం నెరవేర్చాలి:

(1) చేనేత కార్మికులకు చౌక దుకాణముల ద్వారా నిత్యావసర, ఆహార పదార్థములను ప్రభుత్వం అందజేయాలి. (2) సహకార సంఘములలో నిర్వీర్యమైన్న పట్టలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి. (3) పవరు మగ్గాలను నిషేధించాలి.(4)నూలు మిల్లులను ప్రభుత్వం జాతీయం చేయాలి.

మిల్లుజాతీయం చేయనంతవరకు పరిశ్రమ అభివృద్ధిగాందదు. కొన్ని దినముల ముందు శ్రీ కాకుళంజిల్లా కలెక్టరుకు చేనేత కార్మికులు అనుభవించు కష్ట సుఖములను గురించిన మహజరును అనేకమంది చేనేత కార్మికుల సంతకములతో పంపించడమైనది. కాని ప్రభుత్వం యింతవరకు ఎట్టి సదుపాయములు గావించినట్లు ప్రకటించక పోవడం మిక్కిలి విచారకరం.

ఇప్పటికైనా ప్రభుత్వం తన జూడ్డువా, దూస్వాప్యమ అనుకూల విధానాన్ని విడిచి ప్రజా సమస్యలను నెరవేర్చుటకు పూనుకొనవలయును. ప్రభుత్వం ఈ విధంగా తగు సహాయం చేయనిచో రాష్ట్ర వారీగా కాంగ్రెసుప్రభుత్వ గుత్తాధిపత్యాన్ని ద్రద్దలగొట్టు అలజడితెచ్చి, వచ్చేఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి పనిచేయుటకు చేనేత పనివారు పూనుకోవలసిరావడం అగత్యం" అని తీర్మానించారని అధ్యక్షుడు శ్రీ గోరు మాదవరావు తెలుపుతున్నారు.

తాష్కెంటునగరంలో భూకంపం నష్టాలు

మాస్కో, మే 15

ఏప్రియల్ 26, మే 10 తేదీలలో వచ్చిన భూకంపాల వలన తాష్కెంట్‌లో 10 మంది మరణించారనీ, నూడుమంది గాయపడ్డారనీ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా నేడు వ్రాసింది. మొత్తం 28,000 ఇళ్ళు కూలిపోయాయి. 35,000 కుటుంబాలు నిరాశ్రయ మయ్యాయని ఆ పత్రిక రాసింది.

పదేళ్ళ క్రితం సోవియట్ తుర్కిమెనిస్తాన్‌లోని ఆష్కాబాద్,స్కోబేలలో వచ్చిన భూకంపంలాగా దీనికి పోలికే లేదనీ అనాదివి భూకంపాలకు నేలమట్టమయిపోయాయనీ ఆ పత్రికలో వచ్చిన వ్యాసం తెలుపుతుంది.

తాష్కెంట్ భూకంపంలో కొంత విలక్షణత్వం వున్నదనీ, అందుచేతనే మరణ సంఖ్య తక్కువగా వున్నదనీ ప్రావ్దా విలేకరి తెలుపుతున్నాడు. భూగర్భంలో అయిదు మైలు 8 కిలోమ

ఒరిస్సాలో సాగవుతున్న భూమిలో 36 శాతానికి అనావృష్టివల్ల నష్టం

అధికార నివేదిక వివరణ

న్యూఢిల్లీ, మే 51

ప్రణాళికాసంఘం సలహాదారు శ్రీ పి.పి.ఐ. వైద్యనాథన్ నాయకత్వాన ఒక అధికారుల బృందం ఒరిస్సాలోని అనావృష్టి ప్రాంతాలలో పర్యటించి రహస్య నివేదికను ఇచ్చింది.

దాని ప్రకారం ఒరిస్సాలోని సాగు భూమిలో 36 శాతం లేక 64 లక్షల ఎకరాలు అనావృష్టికి దెబ్బతిన్నాయని. 1.75 కోట్ల మంది పేదరికంలో అనావృష్టి వలన నష్టానికి గురి అయ్యారనీ చెప్పబడింది.

కొద్ది కాలం క్రితం సర్వత్రా వచ్చిన మొదటి అధికారబృందం,రాష్ట్రంలో ఆహారలభ్యం కావడాన్ని గురించి చెప్పనది ఇప్పుడా పరిగ్గానే వుందని, ఈ నివేదిక తెలుపుతూంది.

రాష్ట్రంలో కొనుక్కోగలిగితే ఆహారం పున్నదనీ, క్రింది తరగతులకు ఆదాయం చూపడం ముఖ్యసమస్య అనీ మొదటిబృందం వ్రాసింది. చౌక దుకాణాలలో కిలో 91 పైసలకు. బజారులో కిలో రూపాయికీ కొనవలసి వస్తే ఖర్చు దొరుకుతున్నదని వారు వ్రాశారు.

కార్డుల పద్ధతిమీద ఉచిత సహాయం ప్రస్తుతం ఒక లక్షమందికి పైగా లభిస్తున్నదనీ, త్వరలోనే అది రెండులక్షలకు పెరగగలదనీ రెండవదళం నివేదిక తెలుపుతూంది.

వర్షాలు వచ్చేదాకా కూడా కొంతకాలం వరకూ ఈ సహాయం అవసరం అన్నారు. వర్షాలు కురిశాక ఈ కార్డుల పంపిణీ అవసరం ఎవరెవరికి వుందో గట్టిగా ఆలోచించ వలసి వుంటుందన్నారు.

అనేకచోట్ల పనులు బాగా సాగుతున్నా, ఉచితాహార కార్డులు వుండినా, చాలా నికృష్ట దశలో వున్న ప్రజలు కొందరికి సహాయం దొరకకపోవచ్చునని చాలమంది చిన్న పిల్లలూ, ముసలివాళ్ళు, అంగవికలులూ పని జరుగుతున్నచోటుకూ, కార్డు లిస్తున్న చోట్లకూ దూరంలోవున్న ప్రజలు చాలచోట్ల వున్నారనీ ఆ నివేదిక తెలుపుతూంది.

"నిజంగా ఇదొక సమస్యే. ఉచితఆహార కేంద్రాలను ప్రారంభించి చేతప్ప వారి సమస్యకు పరిష్కారం లేదు" అన్నారు.

కాలాహాండీ జిల్లాలో వరి ఉచితాహార కేంద్రాలను భారతసేవక సమాజంవారూ, ఒరిస్సా రిలీఫ్ కమిటీ ముఖ్యమైనవిగా నిర్వహిస్తున్నారు. రెడ్‌క్రాస్‌వారూ, కొలాంగిగ్ జిల్లాలో కొన్ని ప్రైవేట్ సంస్థలూ కూడా కొన్ని కేంద్రాలను నడుపుతున్నారు.

కొన్నికేంద్రాలనుచూసి అధికారబృందం తన నివేదికలో ఇట్లా వ్రాసింది:

"ఒక్కొక్క కేంద్రానికి 200 నుండి 800 మంది వరకూ వస్తున్నారు. వారిలో అత్యధిక భాగం వికలాంగులూ, నిరాధారులూను. వారికో పెద్దచు మంది పిల్లలు. వారందరూ తిండిలేమిచే అనేక రోగాలపాలు గురి అయ్యారు. ఆ పెట్టే తిండి ఒక్కొక్కచోట ఒక్కొక్క రకంగా వుంది. కొన్నిచోట్ల రొట్టెలు. కొన్నిచోట్ల పాలపొడి, కొన్నిచోట్ల వరి అన్నం. కొన్నిచోట్ల వుడికించిన గోధుమలు, గోధుమరో చేసిన వస్తువులూను. రోజుయిచ్చేది ఒక్కపూట. అందులోనూ ఆ ఇచ్చేది చాలదు. నిజంగా నిరాధారంగావున్న ఈ జనానికి మరోపూట తిండి చూపేందు కేదో మార్గం చూడాలి. కొన్నిచోట్ల ఆ పెట్టేతిండి నోటపెట్టుకళ్యంగాయుండా వుంటూంది."

ఉచితాహార కేంద్రాలసంఖ్య పెంచాలనీ, వానిని నిర్వహించేటందుకు వలంటరీ సంస్థలు ముందుకు రాకపోతే స్థానికఅధికారుల ఏర్పాటాత్కాలికపు యేర్పాట్లుచేయాలనీ అనివేదిక తెలుపుతూంది. ఈ కేంద్రాలకు వస్తున్న వారంతా నిజంగా నిరాధారులేనని, వారిలో ప్రతి ఒక్కరికి ఉచితాహారం కార్డులు ఇవ్వాలని అలాగయితే వారికి భోజనం సమస్య పరిష్కారమవుతుందనీ అన్నారు.

పిల్లలకు పెట్టే ఆహారంలో కొంచెం పండు దార కూడా చేర్చాలని వారు సూచించారు. ఆహార కేంద్రాలకు వస్తున్న దారుకు మల్టీ విటమిన్ మాత్రలివ్వాలన్నారు. ఈ కేంద్రాలలో కొన్నవేండి కూడా ఇవ్వాలనీ అందుకై ప్రభుత్వ జొన్నలు పంపాలనీ అన్నారు.

అనావృష్టి పీడను ప్రభుత్వం ఒక్కటే పరిష్కరించలేదని ప్రధాని ప్రకటన

ప్రభుత్వం, ప్రజలూ కలిసి పనిచెయ్యాలని విజ్ఞప్తి

పదంపూర్, మే 15

సంబల్‌పూర్‌లోని పదంపూర్ విమానాశ్రయం వద్ద తనకు వీడ్కోలు ఇవ్వడానికై సమావేశమయిన ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తూ, అనావృష్టి బాధను ఎదుర్కొనేటందుకు ప్రభుత్వమూ, సామాజిక సంస్థలూ, అన్ని జీవిత రంగాలకూ చెందిన ప్రజలూ కలిసి పని చెయ్యాలిసిన అవసరం వుందనీ, ప్రభుత్వం ఒక్కటే ఏమీచెయ్యలేదనీ ప్రధాని ఇందిర అన్నారు.

తక్షణ సహాయ కార్యక్రమాలలోపాటు, అతివృష్టీ, అనావృష్టులు వలన ప్రజలు బాధ పడకుండేటట్లు, దీర్ఘకాలిక చర్యలు కూడా తీసుకోబడతాయని ఆమె అన్నారు.

ఒరిస్సాలో అనావృష్టి పీడితప్రాంతాలను స్వయంగా చూడటానికి వచ్చిన శ్రీమతి గాంధి తమ మూడురోజుల కార్యక్రమంలో అభుపురోజున సంబల్పూర్ జిల్లాలోని పదంపూర్ వచ్చారు.

నాలుగు గ్రామాలలో ఆమె పర్యటించి ఉచిత సహాయక కేంద్రాలనూ, కొన్ని ఆహార కేంద్రాలనూ,తక్కావీ ఖుణాలూ, పరిపిత్తనాలూ రైతులకు ఇవ్వడాన్ని చూశారు.

అంతకు పూర్వం రాయపూర్ నుంచి హెలికాప్టరులో సరిపత ఎయిర్‌స్ట్రిప్‌లో దిగి నప్పుడు ప్రజానీకం అత్యధిక సంఖ్యలో ఆమెకు స్వాగతం ఇచ్చారు.

శ్రీమతి గాంధి వెంట ఈ పర్యటనలో పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ జగన్నాథరావు, వార్తా సమాచారశాఖ కేంద్ర ఉపమంత్రి శ్రీమతి నందిని శతపథి, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ సదాశివ త్రిపాఠి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ విజయ పటూర్,పాణిగ్రహి పాల్గొన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధిసంబల్‌పూర్ జిల్లా నుంచి రాయపూర్ తిరిగి వచ్చి, అక్కడి నుంచి ఢిల్లీ బయలుదేరారు.

తమ పర్యటనను ముగించుకొని ప్రధాని ఒరిస్సా ప్రజలకు దిగుప సందేశం ఇచ్చారు.

"అనావృష్టి పీడిత ప్రజల యెడ నా సానుభూతి తెలిపేటందుకూ,జరుగుతున్న సహాయ కార్యక్రమాలను పరిశీలించేటందుకూ, ఇంకా అడనంగా ఏం చెయ్యగలమో చూసేటందుకూ నేను వచ్చాను.

"సహాయ కార్యక్రమాలు గట్టిగా నడిపితే ఈసమస్య పరిష్కారం అవుతుంది. కష్టకాలం గడిచి గట్టెక్కుతాయి."

ప్రధాని ఢిల్లీరాక

న్యూఢిల్లీ, మే 15

అనావృష్టి పీడితమయిన ఒరిస్సాలో మూడురోజుల పర్యటనను ముగించుకొని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటి సాయంకాలం న్యూఢిల్లీ తిరిగి వచ్చారు.

భోపాల్ ఫ్యాక్టరీలో రు. 24 కోట్ల యంత్రాల ఉత్పత్తి

భోపాల్, మే 15

1960 జూలైలో ఉత్పత్తి ప్రారంభించిన తరువాత భోపాల్ భారీ విద్యుత్ పరికరాలఫ్యాక్టరీలో రు. 24 కోట్ల విలువగల యంత్ర సామాగ్రి ఉత్పత్తి అయ్యింది.

(తరువాత పట్టికలో నిన్ననేఇచ్చాము-సం)

ఫ్యాక్టరీ ఉత్పత్తులలో ట్రాన్స్‌ఫార్మర్లు, స్విచ్‌గేర్‌లు, టర్బోజనరేటర్లు, మోటార్లు, రైల్వేలకు కావలసిన విద్యుత్ పరికరాలు వున్నాయని ఫ్యాక్టరీ ప్రతినిధి పత్రికలవారితో అన్నారు.

నాగపూర్ ప్రణాళిక పథకంలో కావలసిన దర్వాయిస్లు, జెనరేటర్లు, ఇప్పుడు తయారవుతున్నాయి.

ఈ పరికరాలు గనుక ఇక్కడ ఉత్పత్తి చేయకపోతే కోట్లాది రూపాయల విదేశీ ద్రవ్యమారకం పెట్టించి విదేశాలనుండి దిగుమతి చేసుకోక తప్పేది కాదని చెప్పాడు.

నాగపూర్ ప్రణాళిక మొదటి సంవత్సరంలో భోపాల్ భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ రు. 14 కోట్ల విలువగల యంత్రాలను ఉత్పత్తి చేస్తుందని, నాగపూర్ ప్రణాళిక రెండవ సంవత్సరం నాటికి ఫ్యాక్టరీ సాంవత్సరిక ఉత్పత్తి కిటు, 50 కోట్లకు పెరుగుతుందని అయన తెలిపారు.

న్యూఢిల్లీ, మే 15

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఉపనాయకులుగా శ్రీయుతులు బెజవాడ గోపాలరెడ్డి, సురేంద్ర మోహన్ ఘోష్‌లు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.

నాటో సైన్యాల సమన్వయానికై బ్రిటన్ ఆలోచనలు

లండన్, మే 15

నాటో సైన్యాలనుంచి ఫ్రాన్సు వైదొలగి నప్పటి నుండి వానిని మరల ఒప్పించే సమన్వయ పరచేటందుకు ఈ వారంలో బ్రిటను సంప్రదింపులు సాగిస్తూందని తెలుస్తూంది.

వచ్చే నెలలో బ్రసెల్స్‌లో నాటో రాజ్యాల మంత్రులసభ జరుగుతుంది. అది చాల ముఖ్యమైనది. దానికి సన్నాహంగా సంప్రతింపులు జరపడానికి యూరోపు వ్యవహారాలు, నాటో కూటము లమంత్రి జార్జి థామ్సన్ నేడు వాషింగ్టనుకు విమానంలో వెళుతున్నారు. సంగళవారంనాడు అక్కడి నుంచి అట్టావా వెళుతున్నారు.

వాషింగ్టనులో అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్‌తోనూ, ఉప విదేశాంగ మంత్రి జార్జి బాల్‌తోనూ అయన కలుసుకొంటారు. జార్జిబాల్ నాటో విధానం గురించిన ప్రత్యేక సలహాదారు.

అట్టావాలో కెనడా విదేశాంగ మంత్రి పాల్ మార్టిన్‌తోను అయన కలుసుకుంటారు.

ఇతర నాటో రాజ్యాలు అంగీకరిస్తే నాటో కౌన్సిలుకార్యాలయాన్ని పారిస్‌నుంచి లండన్ మార్చడానికి బ్రిటన్ ఆమోదిస్తుంది. నాటో కౌన్సిలు, నాటో సంస్థ రాజకీయ విభాగం.

అయితే నాటోసంస్థ సైన్యవిభాగం షేప్‌సు (సుప్రీం హెడ్‌క్వార్టర్స్ అప్ ఎలైడ్ కమాండ్ ఇన్ యూరప్) బ్రస్సెల్సుకు మారుస్తారని వార్తలున్నాయి. ఆ విభాగం వున్న దగరలోనే రాజకీయ విభాగం కూడా వుండాలని అమెరికా భావిస్తున్నట్లు తెలుస్తూంది.

ఈ లోపున నాటో సంస్థలోని ఫ్రాన్సు మిత్ర రాజ్యాలు వచ్చాలుగా అధ్యక్షుడు డీగాల్ చర్యల పలితంగా ఏర్పడగల సైనిక, ఆర్థిక, రాజకీయ పరిణామాలను గురించి సమీక్షణంలోకి అలోచనలు జరిపినట్లు తెలుస్తూంది.

అ వచ్చాలుగు రాజ్యాలూ ఒక ఉమ్మడి వివరాన్ని రూపొందించే దుందుకు తమతమ విదేశాంగ మంత్రులకు ఆదేశాలిచ్చాయి.

జూన్ 6 న బ్రస్సెల్సులో ఈ14 రాజ్యాల విదేశాంగ మంత్రులూ సమావేశం కాగలరని బ్రిటిష్ అధికారుల కథనం. జూన్ 7-8 తేదీలలో నాటో మంత్రి మండలి సమావేశం జరుగుతుంది. ఆ సమావేశం 9 న కూడా జరగవచ్చు.

కేరళ ఉద్యోగుల సమ్మెనిర్ణయం ఉపసంహరణ

త్రివేండ్రం, మే 15

వేతనాల విషయంలో తాత్కాలికంగా కొన్ని సౌకర్యాలు కల్గిస్తూ ప్రభుత్వం ప్రకటించిన దృష్ట్యా 24 వ తేదీ నుంచి ప్రారంభించిన తలపెట్టిన సమ్మెను నిరవధికంగా వాయిదాపేయాలని కేరళ యన్. జి. ఓ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ నిర్ణయించింది.

రెండు రోజులుగా జరుగుతున్న కౌన్సిల్ సమావేశం నేటితో ముగిసింది.

అత్యల్ప వేతనం పొందే ఉద్యోగుల ఇంటిఅద్దె అలవెన్స్ విషయాన్ని గవర్నర్ దృష్టికి రాయవార వర్గం వెళ్ళి, తీసుకు రావాలని, సమ్మెను వాయిదా వేయటంవల్ల మిగతా సమస్యల పరిష్కారానికివీలుగాప్రభుత్వానికి ఉద్యోగులుసహధ్య సమరస భావం ఏర్పడటానికి దోహదం చేయగలదని కౌన్సిల్ భావించింది.

అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు

మండు వేండలు నిప్పులు చెరుగుతున్నాయి. నిప్పులేకుండానే ఎండు టాకులు, రాపిడికి అంటుకునే విధంగా, ఉన్నాయి. రాష్ట్ర మంతటా అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. అందుచేత ఏ మాత్రం అజాగ్రత్తగాఉన్నా, అలక్ష్యంగా ఉన్నా అది అంటుపన్నా ఆ యింటితోనే ఆ ప్రాంతంతోనే పోదు. అందుచేత ఎక్కడి కక్కడ ప్రజలు కొన్ని కనీస జాగ్రత్తలు తీసుకోవలసి ఉంది.

1. తమ యిళ్ళలో నిప్పు రాజేసిన తర్వాత తిరిగి ఆర్పే వరకు అప్రమత్తతతో ఉండాలి. అజాగ్రత్తగా ఉన్న చోట్ల తగు హెచ్చరికలు చేయాలి.

2. పూరిళ్ళ లోను, కాటాపు యిళ్ళ లోను నివసించే వారు మరింత జాగ్రత్త వహించాలి. నిప్పు అర్పిన తరువాతనే కదలాలి.

3. అరుబైట వంటలు చేయటం, నీళ్ళు కాచుకోవడం మానివేయాలి. ఏమాత్రం గాలి వీచినా నెమ్మదులు ఎగిరి ప్రక్కనున్న యిళ్ళపై దడుంపై వంటిళ్ళపైపడి అంటుటనే ప్రమాదం ఉంది.

4. గడ్డివాములున్న పరిసరాలలో నిప్పు రాజేయకుండా చూసుకోవాలి.

5. వేసవి అంతా ఉదయం తొమ్మిది పదిగంటలలోగా సాయంత్రం ఆరు గంటలలోగా వంట పనులు పూర్తి చేసుకోవాలి.

6. చుట్ట, బీడి, సిగరెట్లు కాల్చిఅర్పి వేయకుండా రోడ్లపైగాని, యిళ్ళలోగాని పడవేయరాదు. ఎక్కువ అగ్ని ప్రమాదాలు ఇటువంటి అజాగ్రత్త వలన జరుగుతున్నాయి.

7. ఒక యింటినుండి మరొకఇంటికి నిప్పు పిడకలపైన, కొబ్బరి తొక్కలపైన వేసి తీసికొనిపోయే అలవాట్లు చాలా చోట్ల ఉన్నాయి. అటువంటి అలవాట్లను ఎక్కడికక్కడ మానివేయాలి.

8. పల్లెటూళ్ళలో పాలదారులు, గుగ్గిళ్లదారులు ఆరుబైట వేసుకొనడం అలవాటు. అటువంటి పద్ధతులను వెంటనే మానుకొని, ప్రత్యామ్నాయ మార్గాలు అవలంబించాలి.

9. పట్టణాల్లోను, పల్లె టూళ్ళలోను ప్రతి వీధి మొగలో ఒకెడ్లలో నీళ్ళు, యిసుక సిద్ధంగా ఉంచుకోవాలి. వీలైన చోట్ల నీళ్ళ బండీలు కూడ తాత్కాలికంగా నైనా ఏర్పరచుకోవాలి.

10. వేసవిలోపల్లెటూళ్ళనుపచ్చినవిద్యార్థులు గ్రామీణయువకులుతోకలిసి ఎక్కడి కక్కడ వలంటీరు దళాలను ఏర్పరచి ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలను బోధించాలి. అజాగ్రత్తగా ఉన్న చోట్ల తగు హెచ్చరికలు చేయాలి.

11. ఉదయం పది గంటల తరువాత వీధి వీధికి తిరిగి నిప్పు అర్పివేసినది లేనిదీ చూసి హెచ్చరికలు చేయాలి. రాత్రిళ్ళు కూడా కాపలాలు కాచుకోవాలి.

12. వీధులలో, దొడ్లలో గడ్డి, ఇంటి కాటాపులు, యితర అంటుకునే పదార్థాలు అల్లరి చిల్లరగా పడిఉండనీయకుండా జాగ్రత్త వహించాలి.

13. నిప్పు అంటుకున్న తర్వాత ఆర్పడంకంటే నిప్పు అంటుకోకుండా జాగ్రత్తలు తీసుకోవడమే సులువు.

14. ఎక్కడైన నిప్పు అంటుకుంటే వెంటనే బూరాం ద్వారాగాని, గంటల కొట్టడం ద్వారాగాని పల్లెటూళ్ళలో హెచ్చరికలుచేసి వెంటనేజనసంప్రోగయ్యే ఉపాయాలు అవలంబించాలి.

15. దగ్గర నున్న టెలిఫోన్ ద్వారా ఫైర్ స్టేషనుకు సత్వరం కబురు చేయడానికి కొంతమందిని సిద్ధం చేసుకోవాలి.

16. ఫైర్ ఇంజన్లు వస్తే నీటి వనరులు ముందుగానే చూసి అక్కడ నుండి నీటిని పంపు చేయటానికి సూచనలు యివ్వాలి.

17. అగ్ని ప్రమాదాల సమయంలో సామానులు ఎత్తుకుపోయే దుండగులను ఒక కంట కనిపెట్టాలి.

18. ఏపేట రోపేట, ఏవీధి కావీధి ఐక్యంగా వలంటీరు దళాలుగా ఏర్పడి అగ్ని ప్రమాద నివారణపూనుకోవాలి.

కృష్ణా - గోదావరి జలాల వివాదం

మూడు రాష్ట్రాలూ అంగీకరిస్తేనే '51 ఒప్పందం సవరణ సాధ్యం'

కేంద్ర ఇరిగేషన్ మంత్రి ఫక్రుద్దీన్ వివరణ

హైదరాబాద్, మే 15

ఆంధ్రప్రదేశ్, మైసూర్, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు ముగ్గురూ అంగీకరిస్తే మాత్రమే 1951 నాటి కృష్ణా - గోదావరీ నదీజలాల ఒప్పందాన్ని సవరించడం సాధ్యమని కేంద్రనీటి పారుదలశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ నే డిక్కడ పత్రికలవారితో అన్నారు.

శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డితోనూ, నీటిపారుదల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డితోనూ, రాష్ట్ర అధికారులతోనూ సంప్రతింపులు జరిపి వచ్చినాక పత్రికా విలేకరులకు పై విషయాన్ని వివరించారు.

కృష్ణా-గోదావరీ నదీజలాల ఒప్పందం విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రదేశ్ వాదాన్ని చాల విస్పష్టంగా వివరించినట్లు ఆయన చెప్పారు.

ఈ దర్యలో కేంద్ర నీటిపారుదల శాఖ సహాయమంత్రి శ్రీ కె. ఎల్. రావుగారు కూడా పాల్గొన్నారు.

జాతీయ అవసరాలను దృష్టిలో వుంచుకొని, తక్కువ ఖర్చులో ఎక్కువ ప్రయోజనం సాధించాలనే అభిప్రాయాన్ని తెలుపుతూ ఆంధ్ర ముఖ్యమంత్రి తమ వాదాన్ని చాలబలంగా పెట్టినట్లు శ్రీ ఫక్రుద్దీన్ అన్నారు.

ఒక విలేకరి ప్రశ్నకు సమాధానంగా అహోరాత్రి పెంచనే జరగాలని ఆయన ఒప్పుకుంటూనే వ్యవసాయానికి విద్యుదుత్పత్తి అవశ్యకతను కూడా గుర్తించడం ముఖ్యమన్నారు.

నదీజలాల వివాదంలో ఎవరి వాదం బలంగా వుందో చెప్పలేనన్నారు. అది చాలా సున్నితమైన సమస్య అనీ, కిస్సుతో దర్యలు సాగినవలసి వున్నదనీ అయన అన్నారు.

మూడు రాష్ట్రాలవారి వాదనల మీద తానొక అభిప్రాయానికి వచ్చి వుండరేదన్నారు. ఒకవేళ వచ్చినా దానిని వెల్లడించజాలనని శ్రీ ఫక్రుద్దీన్ అన్నారు.

"1951 నదీజలాల ఒప్పందం సవరణ అందుకు సంబంధించిన అందరి బిస్సుబలతో జరగాలి. దానిని సవరించ వలసివస్తే ఏ రాష్ట్రాని కాక్షేపం తనను ఎక్కువ నీరు కేటాయించాలని డిమాండు చేస్తుంది" అన్నారు.

1951 నదీజలాల ఒప్పందంగురించి ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం యిస్తూ దానిలో ఒప్పందం చదువుకోవడానికి అభ్యంతరం యేమీలేదన్నారు.

కేంద్రమంత్రి ఇటీవలి కాలంలో పట్టి కట్టను రెండిసీ చూచారు. వచ్చేవేసవిలో నీటి విడుదల కావలసిపుర్సు కుదిరాక పొరుగు వనిపట్ల కేంద్రమంత్రి హెచ్చు ఆసక్తి కన బరిచారు.

కీలకశేషులయిన పన ప్రధాని యీ ప్రాజెక్టును చూడవలసి అవసరమైన పవిత్ర దేవాలయమంటూ అభివర్ణించిన పిదపయిన్ గుర్తుచేస్తూ యీ పవిత్రమైన బృహత్ నిర్మాణంలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరు తమ కృషిని చూడగలిగి గర్వించవచ్చునని శ్రీ ఫక్రుద్దీన్ చెప్పారు.

ఆంధ్ర ప్రభుత్వం వాదన

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ దృష్ట్యా అవసరమైన కొన్ని సవరణలు తప్పితే, 1951 ఒప్పందాన్ని తిరగతోడరాదని ఆంధ్ర ప్రభుత్వం కేంద్ర మంత్రికి స్పష్టంగా చెప్పినట్లు తెలియ వస్తున్నది.

1963 లో మాకీ కేంద్ర యిరిగేషన్ మంత్రి శ్రీ హఫీజ్ మొహమ్మద్ ఇబ్రహీం నీరు కేటాయింపు గురించి యిచ్చిన తీర్పును, అ రెండు నదుల్లో నూ అదనంగా నీరు వున్నట్లు నిర్ధారణ అయితే తప్ప మార్చరాదనికూడా ఆంధ్ర ప్రభుత్వం చెప్పింది. జలాల పంపిణీ విషయంలో అయా నదులు ప్రవహించే మండలంలో గరిష్ట ప్రయోజనం సాధించడమనే నియమానికే ప్రాధాన్యత యివ్వాలి. అంతే తప్ప, ఆయా నదులు నెక్కడ నుండి ఆరంభమౌతున్నవనే దానికిగాని, ఎక్కడెక్కడ నుండి ఆ నదికి నీరు చేరుతున్నదనే విషయానికి గాని ప్రాధాన్యత యివ్వరాదు. కొరత సమయాలు అవసరాల్లోకూడా దృష్టిలో పెట్టుకోవాలి అనీ, కృష్ణానదీజలాలను వక్రీమానికి మళ్ళించడమూ, గోదావరీ జలాలను కృష్ణలోకి మరలించడంగానీ తగదని ఆంధ్ర ప్రభుత్వం చెప్పినట్లు తెలుస్తున్నది. (పి. పి.)

నాగార్జునసాగర్ సందర్శన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మే 16

కేంద్ర యిరిగేషన్ శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ నిన్న నాగార్జున సాగర్‌ను సందర్శించారు. మొన్న రాత్రే అయన రాష్ట్ర యిరిగేషన్‌శాఖామంత్రి శ్రీ పి. సి. సుబ్బారెడ్డితో కలిసి యిక్కడకు వచ్చారు.

సాగర్ చీఫ్ యింజనీర్, ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటరు తదితర ఉన్నతాధికారులు వారికి స్వాగతంయిచ్చారు.

కేంద్రంచే నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం పరిశీలించగలమని

శ్రీ ఫక్రుద్దీన్ ప్రకటన

హైదరాబాద్, మే 15

నాగార్జునసాగర్ వంటి పెద్ద ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేయడానికి వీలుగా కేంద్రమే నిర్వహించే విషయం తాను ప్రణాళికా సంఘంతోనూ, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖతోనూ సంప్రతించగలనని కేంద్ర యిరిగేషన్ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నిన్న యిక్కడ పత్రికలవారితో చెప్పారు.

నిపుణులతో సంప్రతించినమీదట తాను యీ విషయమై చర్య తీసుకోగలనని ఆయన చెప్పారు

నాగార్జునసాగర్ అదిలో 90 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు అంచనా చేయడం జరిగింది, దాని పని అలస్యం అవడంతో ఖర్చు రు. 150 కోట్లకు పెరిగింది. అని ఆయన చెప్పారు.

నాలుగో ప్రణాళికలో ఇలాంటి ప్రాజెక్టుల పరిపూర్తికి ప్రాధాన్యత యివ్వడం జరుగుతుంది అని మంత్రి చెందుపున్న యిరిగేషన్ నిర్వహణ శక్తి మంత్రిత్వ శాఖల కార్యదర్శి శ్రీ సుభరానీ చెప్పారు.

మలేషియాతో శాంతిచర్చలకు ఇండొనీషియా సంసిద్ధత

జకార్తా ప్రభుత్వం ప్రకటన

జకార్తా, మే 15

విదేశాంగ మంత్రుల స్థాయిలో ఉభయదేశాలమధ్య శాంతి సంప్రతింపులు ప్రారంభం కావాలని ఇండొనీషియా ప్రభుత్వం మలేషియాకు సూచన చేసింది.

మలేషియా ప్రధాని టుంకూ అబ్దుల్ రహమాన్‌ను ఇండొనీషియా అధ్యక్షుడు సుకర్నో కలుసుకోటానికి సుముఖంగా వున్నారని జకార్తా ప్రభుత్వం ప్రకటించింది.

బోగోర్‌లోని వేసవి విడిది భవనంలో, సుకర్నో తన ఉన్నత సంహాచారులతో చర్చలు జరిపిన అనంతరం ఈప్రకటన వెలువడింది. ఈ చర్చలు సుమారు 4 గంటలు పైగా జరిగాయి.

1963 జనవరి నుంచి మలేషియా ఇండొనీషియాల మధ్య సంబంధాలు బెడసినాయి.

మలేషియా నయా వలస దేశమని ఇండొనీషియా విమర్శించింది.

ఇండొనీషియాకు వ్యతిరేకంగా మలేషియాలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులు 50 వేల సైన్యాన్ని దించారు.

మలేషియా పట్ల ఇండొనీషియా వైఖరి మారకపోయినా, ఉభయదేశాల మధ్య శాంతి యుత పరిష్కారం కుదరటానికి అవకాశం లేకపోలేదని, ఇందుకు మరొకరి ప్రమేయం లేకుండా ఇరు దేశాల మధ్య విదేశాంగ మంత్రుల స్థాయిలో చర్చలు జరగాలనిజకార్తా ప్రభుత్వం చేసిన ప్రకటనలో వున్నది.

"మలేషియా, సింగపూర్‌లు స్వతంత్ర దేశాలుగా వుండాలని ఇండొనీషియా కోరుతోంది.

సింగపూర్‌ను ఇండొనీషియా గుర్తింపదోలున్నది" అని ఆ ప్రకటనలో వుంది.

టుంకూ హర్షం

శాంతి సంప్రతింపులను సిద్ధమేనని ఇండొనీషియా చేసిన ప్రకటనపట్ల మలేషియా ప్రధాని టుంకూ అబ్దుల్ రహ్మాన్ హర్షం ప్రకటించారు.

"ఈ వార్త వినటానికి నేనెంతో సంతోషపడుతున్నాను. ఈ పరిణామాలన్ని జాగ్రత్తగా పరిశీలించవలసివుంది. ఏమైనా తుదినిర్ణయం చేసే ముందు మంత్రివర్గ సహచరులతో సంప్రదించాలి" అన్నారు.

పోరాటం

(1 వ పేజీ తరువాయి)

ఎకరాల్లో పంటను అమెరికా సైన్యాలు ధ్వంసం చేశాయి.

తాజా వార్తలు

దానాంగ్, మే 15

సైగాన్ ప్రభుత్వ వ్యతిరేక సైన్యాలు చేతుల్లోవున్న దానాంగ్‌పట్టణాన్ని పశపట్టుకోవడం కోసం, ప్రధాని 'కీ' అనుకూల సైన్యాలు నేడుదక్షిణంనుంచి ప్రయత్నించడం మొదలుపెట్టడంతో, ఈ పట్టణంలో 'కీ' అనుకూల సైన్యాలకు, ప్రభుత్వ వ్యతిరేక సైన్యాలకు మధ్య ఘోరపోరాటం ప్రారంభమయ్యింది.

దానాంగ్‌లోని ప్రధాన వగోడానొకదానిని 'కీ' సైన్యాలు మొదట పట్టుకున్నాయిగాని, తర్వాత తిరుగుదాటు సైనికులు దానిని పునరాక్రమించుకున్నారు.

దానాంగ్‌ని పట్టుకునేందుకు ఈరోజు ఉదయం సైగాన్ ప్రభుత్వం అకస్మాత్తుగా పెద్దసంఖ్యలో నౌకా సైన్యాన్నుతరిగొల్పింది.

పుద్యాహ్నానికి దానాంగ్ పైమానిక స్థావరానికి 'కీ' వచ్చారు.

దానాంగ్‌లోని కీలక ప్రాంతాలను 'కీ' అనుకూల సైన్యాలు ఆక్రమించు కున్నాయని వార్త.

సైగాన్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించే దానాంగ్ మేయర్ యన్‌గ్యూయన్ వాన్‌హూత్ ఈ రోజు పత్రికల వారికి కనిపించలేదు.

'కీ' అనుకూల సైన్యాల నుంచి విముక్తి చేసిన వగోడాను పొద్దయ్యపనులు, స్థానిక సైనికులు కాపలా కాస్తున్నారు.

కీ సైన్యాలు దానాంగ్ వదలి పోయేవరకు పోరాడతామని స్థానిక యువకులు అన్నారు.

దానాంగ్‌పైకి కీ సైన్యాలు వెళ్ళాయని వార్త తెలియగానే హ్యూ నగర వీధుల్లో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి.

హ్యూ విమానాశ్రయాన్ని తిరుగుబాటు సైన్యాలు ఆక్రమించు కున్నాయని అమెరికన్ వర్గాలవారన్నారు. ప్రభుత్వ విమానాలు వస్తే కాల్చివేస్తామని హ్యూ నగర తిరుగుబాటుదారు ప్రకటించారు.

సైగాన్ వ్యతిరేక పోరాట కమిటీపై దానాంగ్‌లో కొందరు సైనికులు తిరుగుబాటు చేశారని, ప్రజల ప్రాణ రక్షణకుగాను సైగాన్ సైన్యాలు కొన్ని దానాంగ్ వెళ్ళాయని దక్షిణ వియత్నాం సైనికశాఖ ప్రకటించింది.

సైగాన్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు కొందరు అరెస్టు కావించబడినట్లు దృవపడని వార్తలు తెలుపుతున్నాయి.

ఉత్తర మండల సైనికాధికారి జనరల్ దిక్షను ఆ పదవి నుంచి తొలగించినట్లు కూడా తెలుస్తోంది.

ఏ. ఐ. టి. యు. సి. 27 వ మహాసభ

బొంబాయి, మే 15

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు 27 వ మహాసభ 16 వ తేదీ కార్మిక ఉద్యమానికి పురిటిగడ్డ ఐన బొంబాయి మహానగరంలో ప్రారంభమౌతున్నది.

దేశం నలుమూలలనుంచి వివిధ పరిశ్రమలలో పనిచేసే లక్షలాది కార్మికులకు ప్రాతినిధ్యం వహించే 2 వేలమంది ప్రతినిధులలో కొందరు బొంబాయి చేరుకున్నారు.

మహాసభ కార్యక్రమానికి నిన్న సమావేశమయిన కార్యవర్గం తుదిరూపంయిచ్చింది.

కార్యవర్గ సమావేశానికి శ్రీ యస్. యస్. మిరాజ్‌కర్ అధ్యక్షత వహించారు.

శాసనమండలి సభ్యులు శ్రీ సి. హెచ్. లక్ష్మయ్య కౌన్సిల్ సమావేశ

అలీనవాజ్ జంగ్ చిత్రపటం ఆవిష్కరణ

విఖ్యాత యింజనీరు

హైదరాబాద్, మే 15

పూర్వపు హైదరాబాద్ సంస్థానం చీఫ్ యింజనీర్ కీర్తిశేషులు అలీనవాజ్ జంగ్ చిత్రపటాన్ని, కేంద్ర యిరిగేషన్ మంత్రి శ్రీ షబ్బీర్ అలీఅహ్మద్ నేడిక్కడ ఆవిష్కరించారు.

తమ ఆవిష్కరణోత్సవానికి డా. కె. శ్రీ. యల్. రావు అధ్యక్షత వహించారు.

అలీనవాజ్ జంగ్ సుప్రసిద్ధ యింజనీరు. వరదలను కంట్రోలు చేసేటందుకు ఆయన ఒక అపూర్వమైన కొత్త పద్ధతిని కనిపెట్టారు. ఆ పద్ధతి ప్రపంచమంతటా వ్యాప్తిలోనికి వచ్చింది.

30 సంవత్సరాల క్రితం నాగార్జునసాగర్ ప్రాజెక్టు, మైసూరు మహారాష్ట్ర రాష్ట్రాల్లోని మరికొన్ని నదీ లోయ పథకాలను తయారు చేసినవారు ఆయనే.

ఆయన 1949 లో మరణించారు. నవ భారతావనికి రూపురేఖలు దిద్దిన నిర్మాత అని కేంద్రమంత్రి ఆయన సేవను కొనియాడారు.

రు. 200.250.300 లపై హై కాలేజీలకు అనుభవజ్ఞులైన లెక్చరర్లు పి.యు.సి. మెట్రిక్ తరగతులకు అన్ని సబ్జెక్టులలో

కావలెను

పెద్దనుకు 4లో మంది విద్యార్థులు మాత్రమే వుండు

ప్రిన్సిపాల్

కాంతా ట్యుటోరియల్ కాలేజీలు

బ్రాడీపేట. గుంటూరు-2

ఫోన్: 1522

ప్రకటన

15-7-1966 వ తేదీనుండి ప్రారంభం కానున్న "దర్బారు అనాం" కోర్టులో శిక్షణపొందే నిమిత్తం అభ్యర్థులవద్దనుండి దరఖాస్తులు కోరబడుతున్నాయి.

విద్యార్హతలు: ఎస్. ఎస్. సి. గాని లేదా దానికి సమానమైన కోర్సులో ఉత్తీర్ణులైన లేదా పూర్తిచేసి ఐనా ఉండాలి.

వయస్సులు: శిక్షణప్రారంభమయ్యే తేదీ నాటికి అభ్యర్థి వయస్సు 16 సంవత్సరాలు తక్కువగాని 24 సంవత్సరాలకు మించిగాని ఉండకూడదు.

ఏ ప్రభుత్వ ట్రెజరీలోనైనా "XXIII మెడికల్ జె. మినిలేనియస్ పేస్ట్స్" అన్న పద్దుక్రింద 50 పైసలకు చలానాకట్టి అపీసుకు దరఖాస్తు పత్రానికై కోరుతూ వ్రాసిన ఉత్తరంతోపాటు జతపరచి "సూపరింటెండెంట్ కార్యాలయం, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, గుంటూరు" కు పంపి దరఖాస్తు పత్రాలను, ప్రాస్పెక్టస్‌లను పొందవచ్చు.

దరఖాస్తు పత్రాలనిమిత్తం వ్రాసేవారు ఉత్తరంతోపాటు 25 పైసల పోస్టలుస్టాంపు అంటించిన స్వంత చిరునామాగల కవరును జతపరచి పంపాలి.

ఉత్తర ప్రత్యుత్తరాలను వ్యక్తిగత పేరున గాకుండా "సూపరింటెండెంట్" ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, గుంటూరు, చిరునామాను ఎంపాలి.

డా. కె. కోదండ రామయ్య, ఎం. డి
సూపరింటెండెంటు.
ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి. గుంటూరు

పరిపాలనా సంస్కరణల కమిషన్ ఆవశ్యకత

మురార్జీదేశాయ్ రేడియో ప్రసంగం

న్యూఢిల్లీ, మే 15

పరిపాలనా సంస్కరణల కమీషన్‌కు యిచ్చిన కర్తవ్యాన్ని పూర్తి చేయడానికి అన్ని వర్గాల ప్రజల సహకారం వుండాలని పరిపాలనా సంస్కరణల కమిషన్ అధ్యక్షుడు శ్రీ మురార్జీదేశాయ్ నేడు ఆకాశవాణిలో ప్రసంగిస్తూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్యం వచ్చిన 18 సంవత్సరాల తర్వాత, సాధారణ ఎన్నికలు జరిగేందుకు ఒక సంవత్సరం ముందు కాలంలో, యీ పరిపాలనా సంస్కరణల కమిషన్ నియమించారు. ఇది పరిశీలించవలసిన అంశాలు చాలా వున్నాయి. పరిపాలనా యంత్రాంగ శక్తిని పూర్తి రూపాన్ని రూపొందించవలసిన అవసరం వుంది. అని మురార్జీదేశాయి అన్నారు.

"కొరత, కోట్లాల సాధన మధ్యవున్న అంతరాన్ని పూడ్చడానికి గత యిరవైఏండ్ల నుండి ప్రతిదేశంలోనూ జరుగుతున్న అభివృద్ధికి సంస్కరణలు కావాలన్న కోర్కెను అధికంచిందాలనీ, స్వల్పకాలంలో కనిష్ట పరిధాలను పొందాలని ఆయన అన్నారు.

సక్రమమైన ఏని. ఉత్పత్తిశక్తి త్వరిత గతి పురోభివృద్ధి అనేవిషయాలను ప్రభుత్వం తన నడకలో చూసుకోవాలని ఆయన అన్నారు.

ప్రభుత్వ యంత్రాంగాన్ని అధికంగా నడపాలి. నైపుణ్యంగా సంఘటిత పరచాలి, వివేకవంతంగా నిర్వహించి నేనేకేటెంటు చేయాలి. అని ఆయన అన్నారు.

ప్రభుత్వ యంత్రాంగంలో యే లోపం జరిగినా ప్రజలు సహించరనీ, మరచిపోరనీ ఆయన అన్నారు.

ప్రభుత్వ ఆర్థిక, సాంఘిక నిధానాలను సరిగా నిర్వర్తించేందుకు పరిపాలనను ముఖ్యమైన సాధనంగా ఉపయోగించడానికి, లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వోద్యోగులలో శక్తివంతమైన స్థాయిలను సాధించడానికి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం వుందని ఆయన అన్నారు.

బృహత్తరమైన ఎన్నో విధులుగల ఈ కర్తవ్యంలో ఈ కమిషన్ సాధ్యమైనంత యెక్కువగా ప్రజల సహకారాన్ని ప్రతిదీ సహకారాన్ని కోరుతున్నది. మీ సమస్యలను పరిశీలించి, సిఫార్సులను చేయడానికి అనువైనవారి అధ్యక్షతన పరిశీలన వర్గాలను యేర్పాటు చేయడానికి నిర్ణయించింది. అని దేశాయి అన్నారు.

అక్టోబరు నాటికి యీ పరిశీలన సంపూర్ణ నివేదిక అందగలదని ఆయన అన్నారు. పరిపాలనా సంస్కరణల కమిషన్‌కు కొంత మంది ప్రముఖ వ్యక్తులు, కొంతమంది ప్రణాళికా సంఘ సభ్యులు, కొందరు కేంద్ర మంత్రులు, అధికారులు వారిసంబోలను యిచ్చారని ఆయన అన్నారు.

వ్రాతమికంగా, మహారాష్ట్ర, గుజరాత్, మైసూర్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ హిమాచల ప్రదేశ్ లలో వచ్చే రెండు నెలలలో ఈ కమిషన్ పర్యటించనున్నదనీ, ప్రత్యేకంగా పౌరుల కోర్కెలను, ఇంకా విస్తృతమైనవాటిని పరిశీలించి, అభిప్రాయాలను తయారుచేయగలదని ఆయన అన్నారు.

వచ్చే సాధారణ ఎన్నికల కాలంలో ఈ కమిషన్ నివేదికను తయారుచేసి తుది పరిశీలనకు యివ్వగలదని ఆయన అన్నారు. ఇంకా యితర రాష్ట్రాలలో కూడా ఈ కమిషన్ పర్యటించగలదని ఆయన అన్నారు.

విద్యుత్సరఫరాలో లోపాన్ని సవరించి ఈ నెల 14 నుంచి రాష్ట్రానికు నేటినుంచీ విద్యుత్తు సరఫరా చేస్తున్నారు.

* * *

ఢిల్లీలోని పూర్‌మాధాయ్ కలవ మార్కెట్టులో ఇటీవలి అగ్ని ప్రమాదం జరిగి, 20 ఫైరఇంజన్లు నాలుగు గంటలు కృషి చేస్తే అదుపులోకి వచ్చింది.



తెలుగులో

వి. ఐ. లెనిన్ గ్రంథాలు

		పేజీలు	వ.
1.	మార్క్సు, ఎంగిల్స్, మార్క్సిజం —వి. ఐ. లెనిన్	620	2-25
2.	ఆసియా జాగృతి ...	118	0-75
3.	సోషలిస్టుభావశాస్త్రంసంస్కృతి ...	96	0-20
4.	శాంతియుత సహజీవనం ...	175	0-75

★

పోస్టేజి అదనం: ప్రతులకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్

ADMARK

విశాల ప్రజా సమీకరణ ద్వారా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించే కృషి

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనుండి దింపుటకు కూడా అదేమార్గమని శ్రీ రాజశేఖర్ వివరణ

పోలంపూరు, మే 12

కాంగ్రెసులో పెట్టుబడిదారులు, భూస్వాములూ ఉన్నా, కాంగ్రెసు పెద్ద పెద్ద ప్రజాసేవకులు ఉన్నది మనం నడిపే పోరాటాలలో వారిని సమీకరించాం. అదనపు శిస్తు సత్యాగ్రహంలో అలా చేయగలిగాం. కేరళ, బెంగాల్ బంద్‌లలో పెక్కుమంది కాంగ్రెసువాదులు పాల్గొన్నారు కనుక ప్రజాతంత్ర ప్రతిపక్షపార్టీలన్నీ ఐక్యమై: కాంగ్రెసులోని ప్రజాతంత్రవాదులను కూడా కలుపుకొని, విశాల ప్రజా సమీకరణ కొనసాగించాలి. కాంగ్రెసు ప్రభుత్వాన్ని గద్దె నుండి దింపుటకు ఇదే ఏకైక మార్గం. దామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యతకు, కమ్యూనిస్టు, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీల ఐక్యతా ప్రదర్శన పునాది అని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం జనేశ్వరరెడ్డి నేడిక్కడ జరిగిన కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ వివరించారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి పెద్ద మందిమంది సభ్యులు సమావేశానికి హాజరయ్యారు.

వాస్తవం ఇదికాగా, కాంగ్రెసు ప్రభుత్వాన్ని గద్దె నుండి దింపటానికే కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేకమని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ని ధాటిమైన దుష్ప్రచారం చేస్తున్నదని ఆయన స్పష్టం చేశారు.

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కమర్తి యస్ లో కమ్యూనిజం నిర్మించవలసిందిగా జనరల్‌బాడీ సమావేశ ఉద్దేశాలను వివరించి తమకు లాభదాయకమైన, స్థోమతుగల పథకాలను నాయకులను పరిచయం చేశారు. తమ జిల్లాలోని ఆమె చెప్పింది కోట్ల కొంటె విలువచేసే పొగాకు పాగ్ కార్మికుల్ని సాంఘికంగా పియత్నాం ప్రమాదం ఎంత కోరుకుంటే అంత వారికి సోషియల్ సాయం శ్రీయుతులు దామోదరరెడ్డి, తమ్మారెడ్డి చేస్తున్నది. అవసరమైన శిక్షణ యిస్తున్నది. పదుకొనాలి కార్యదర్శికి మహాసభకు వచ్చిన అన్నదేశాల ప్రతినిధులు తమ సహకారాన్ని వాగ్దానం చేశారు.

దక్షిణ వియత్నాం ప్రమాదంతో మహాసభ నుద్దేశించి వార్తా సమితి అధ్యక్షుడు విశాల సహకారం చేస్తుందని, అవసరమైన శిక్షణ యిస్తున్నది. పదుకొనాలి కార్యదర్శికి మహాసభకు వచ్చిన అన్నదేశాల ప్రతినిధులు తమ సహకారాన్ని వాగ్దానం చేశారు.

దక్షిణ వియత్నాం ప్రమాదంతో మహాసభ నుద్దేశించి వార్తా సమితి అధ్యక్షుడు విశాల సహకారం చేస్తుందని, అవసరమైన శిక్షణ యిస్తున్నది. పదుకొనాలి కార్యదర్శికి మహాసభకు వచ్చిన అన్నదేశాల ప్రతినిధులు తమ సహకారాన్ని వాగ్దానం చేశారు.

పరిస్థితులు ఇలావుండే చైనా ప్రధాన పాలకులే వియత్నాంకు సోవియట్ యూనియన్ సహాయం చేయడం, తమకు వియత్నాంనుండి వేరు పడుటకు మాత్రమే నని చెప్పడం హాస్యాస్పదం.

మహాసభకు హాజరైన అన్ని దేశాల ప్రతినిధులు మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాదులు నేడు విస్తృతంగా ప్రవర్తించడానికి కారణం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో నున్న చీలికయే కారణమని, యీ చీలికను అతిక్రమించుటకు కృషి చేయాలని, చీలికను పెంచుటకు కృషి చేయరాదని అంటే అమెరికన్ సామ్రాజ్యవాదానికి తోడ్పడుటయేనని అభిప్రాయము వెలిబుచ్చారు

1965 లో 11 దేశాల సమావేశం చేసిన ప్రకటనను చైనా కూడా చేయుచూ, కమ్యూనిస్టుపార్టీలను ఐక్యపర్చుటం, చీలికలను ఎక్కువచేస్తూ, ఐక్యం కావాలనడమే బహిరంగ అభిప్రాయ నిర్మాణం తన కార్యక్రమం కొనసాగిస్తోంది. దీన్ని కొనసాగనివ్వరాదు. ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ జరపాలని అభిప్రాయ పడ్డాం చివరిసారి ప్రతినిధి మహాసభకూ చైనాకూ పార్టీలోపల పార్టీలోపలి పోరాటాలను ప్రభుత్వ యేజెంట్లుగా పున్నవారిని పార్టీలోనుండి తొలగించాం. కాని అట్టి వారి నందర్నీ చేర్చి వారి నిజమైన కమ్యూనిస్టు ప్రతినిధులని చైనా ప్రచారం చేస్తోందని చెప్పాడు.

హంగేరీ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి జానోస్ కాదారు మాట్లాడుతూ సోవియట్ యూనియన్‌ను దుమ్మెత్తిపోస్తూ కార్మికవర్గ అంతర్జాతీయతను గురించి మర్చిపోవడం ఒకదానితో ఒకటి పొసగనని విషయాలని తెలియజేశారు.

ఇండోనేషియాను గురించి వివరిస్తూ, శ్రీ తమ్మారెడ్డి ఇలా అన్నారు.

ఐయిటిలోపల సహకారం చేస్తామని, చెప్పడమేగాని తమదేశ ఆర్థికాభివృద్ధిని దేమీ చేయలేకపోయారు. 55 నుండి 65 నాటికి వస్తువుల ధరలు 80 రెట్లు పెరిగాయి. వ్యవసాయ సంస్కరణలు అమలుచేయలేదు. నూటికి 60 మంది ప్రజలకు భూమి లేదు. 40% పరిశ్రమలు మూతపడే పని చేస్తున్నాయి. 40% మాత్రమే ఉత్పత్తిపుంది. ఈ పరిస్థితులను, సామ్రాజ్యవాదులు దేశంలోని అభివృద్ధి నిరోధకులు అవకాశంగా తీసుకుని అభివృద్ధివాదులపైన దెబ్బకొట్టారు. జావాలో 2 లక్షలమంది. బాలీలోనే 60 వేల మంది కమ్యూనిస్టులు హత్యచేయబడ్డారు. ఇండోనీషియా పదవుల నుండి ప్రతి కమ్యూనిస్టుపార్టీ నేర్చుకోవలసిన గుణపాఠాలున్నాయి. ప్రజలను సంసిద్ధపరచకుండా పైపై కుట్రలద్వారా విప్లవం సాధించాలనుకుంటే కమ్యూనిస్టు ఉద్యమానికి ఎంత ప్రమాదమో అర్థమవుతుంది. విప్లవాన్ని ముందుకు తోయాలంటే సాధ్యపడు పరిస్థితులు పరిపక్వం కావాలి.

సోవియట్ పార్టీ మహాసభ జరుగుతుంటగా చివర 10 అంశాలతో పంపబడింది అని ప్రచారం చేసిన అంతర్జాతీయ నేతల్ని రికార్డు చేసినది పనిసరిచాలు. మిలిటరీ రిత్యా సోవియట్‌కు చెప్పతీయగల శక్తిలేదు. మిదోత్సవంలో జరిగిన పెరేడ్‌లో వారికి కనిపించిన అయుధాల్ని ప్రదర్శించారు. క్లూబెల్ట్‌ను గురించి దానిలో వివరించారు.

1966 - 70 పంచవర్ష ప్రణాళికల్లో సోవియట్ పౌరుల జీవనస్థాయి పెంచుటకు ప్లాను చేశారు. తలసరి ఆదాయం 30% పెరుగుతుంది. గృహనిర్మాణ కార్యక్రమం జరుగుతూ సాగుతోంది. ఇండ్లఅద్దె, గ్యాస్, విద్యుచ్ఛక్తి ఖరీదు సుతగ్గిస్తున్నారు.

సమష్టి వ్యవసాయ క్షేత్రాల్లోను ఫ్యాక్టరీ కార్మికులకు ప్రమాదపరిహారం పుంది.

అసలు వివాదం

దీన్ని మనగురించి కాంగ్రెసును గద్దె నుండి దింపాలా లేదా అనేది మన మధ్య వివాదంగా పుర్కొని ప్రచారం చేస్తున్నారు. తమను కాంగ్రెసు ప్రభుత్వాన్ని గద్దె దింపాలా లేదా అని కాదు. కాంగ్రెసు ప్రభుత్వంలో పోరాడాలా లేదా అనేది కాదు. సమస్య కాదేకాదు. కాని కాంగ్రెసు ప్రభుత్వాన్ని దింపుటకు అవసరమైన విశాలప్రజా సమీకరణ ఎలా చేయాలి అనేదే ప్రధాన సమస్య.

కొన్ని నెలల్లో ఎన్నికలు రానున్నాయి. ఇందులో మనం అనుసరించే ఎత్తుగడలు యేమిటి?

కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క విధానాలతో విసుగుచెందిన ప్రజానీకం కాంగ్రెసు గద్దె దించుటకు యోచనలు గావించే ప్రత్యామ్నాయశక్తి దేని అని చూస్తున్నారు. ప్రజల పక్షాలు విస్తృతంగా పుర్కొనుట, బలమైనవున్న పార్టీని దీర్చుట, ఇది ప్రజలను సమీకరించుతుంది. ప్రజల్లో పార్టీపట్ల దీక్షను, అభిమానాన్ని పెంచుతుంది. ప్రజల్లో పార్టీ పట్ల విశ్వాసం కలిగిస్తుంది. ఈ పద్ధతిలో